ఆంధ్ర సేఫ్ కంపెనీ
(H.O.) విజయవాడ-1.
బ్రాంచి: విజయరోడ్-విజయవాడ-2
మెయిన్ రోడ్ వీధాల
ఇనుప పెట్టెలు, ఇక్కు బీరువాలు
ఆఫీసు ఫర్నీచరు మొదలగునవి
అనేక సంవత్సరముల అనుభవంతో
తయారుచేసి యివ్వబడును.
ఫోన్ నెం 1441
2002
నేడే సంప్రదించండి

ఆంధ్రపత్రిక

30168 30169 30170
Regd. No. M 1118
FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO
సంపుటం: 50 సంచిక 53

వైద్యరత్నం ఆయుర్వేద
మహాభృంగరాజ తైలము
వెంట్రుకలను రాలనీయదు
శిరస్సును చల్లగా నుంచును

శుక్రవారం 24-5-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

భారత్‌కు అదనంగా అమెరికా సైనిక సహాయం:

అధ్యక్షుడు కెనెడీ హామీ

కామన్వెల్త్ రాజ్యాలతో సమాలోచనలు జరుపనున్నట్లు ప్రకటన

సహాయ స్వరూపంపై టి. టి. కె. వివరణ

వాషింగ్టన్, మే 23:

అమెరికా అధ్యక్షుడు కెనెడీ నిన్న నిచ్చట పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ భారత్‌కు అమెరికా మరికొంత సైనిక సహాయం చెయ్యనున్నదనీ, ఈ సందర్భంగా కామన్ వెల్త్ రాజ్యాలతో సంప్రతింపులు కొనసాగగలవని వెల్లడించారు.

శ్రీ కెనెడీ ఒక విలేఖరి ప్రశ్నకు సమాధానమిస్తూ భారత ప్రభుత్వంలో ఆర్థిక, రక్షణ కార్యక్రమ సమన్వయ శాఖామంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి వాషింగ్టన్ సందర్శనపై కొద్దిగా ముచ్చటించారుకాని లోతులకు, వివరాలకు పోలేదు.

గత డిసెంబర్‌లో నస్సౌలో సంప్రతింపులు జరిపినమీదట భారత్‌కు అమెరికా, బ్రిటన్‌లు సైనిక సహాయం చెయ్యబోతున్నట్లు తానూ, బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ ప్రకటించిన సంగతిని శ్రీ కెనెడీ జ్ఞాపకపరిచారు.

బ్రిటిష్ ప్రభుత్వంతో సంప్రతింపులకై శ్రీ కృష్ణమాచారి గురువారంనాడు (23 వ తేదీ) లండన్‌కు బయలుదేరడం గురించి శ్రీ కెనెడీ ప్రస్తావించి "భారత్‌కు మరికొంత సహాయం సమకూర్చబోతున్నాము" అని విశదపరిచారు.

ఆయుధ సహాయం విధానం

వాషింగ్టన్, మే 22: అమెరికాను భారత్ ఇంత మొత్తానికనకాక ఈయా తరగతి ఆయుధాలు యివ్వవలసిందని కోరుతున్నట్లు భారత ఆర్థిక, రక్షణ కార్యక్రమ సమన్వయ శాఖామంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో పేర్కొన్నారు. భారత్ అభ్యర్థనపై సవివరంగా పరిశీలనలు జరుపుతూవున్నట్లు తెలియజేశారు.

వచ్చే మూడేళ్ళలో పదాతిదళం పటిమ దాదాపు రెట్టింపుచెయ్యడం అదేకాలంలో రెండు దళాలలో ఉత్పత్తి యంత్రాంగాన్ని ఏర్పాటు చెయ్యడం రేడియో వార్తామార్గాలు, విమానాశ్రయాలవంటివి రెండుదళాలలో నిర్మించడం భారతలక్ష్యమై వున్నదన్నారు.

"రవాణా విమానాలు యుద్ధ విమానాలు సమకూర్చవలసిందని భారత్ కోరింది. శబ్ద వేగాన్నిమించిపోయే జెట్ యుద్ధ విమానాలు కూడా అవసరమని భారత్ తెలియజెప్పింది. కొన్ని ప్రదేశాలలో రడార్‌లు అవసరమైనంత ముందుగా హెచ్చరికలు చెయ్యలేవు కాబట్టి ఈ రకం విమానాలు భారత్‌కు అవసరమై వున్నవి. ఏదో ఆడంబరార్థంకాని, పేరుకోసం కాని ఏ సాధనాన్ని భారత్ పుచుకోదలచలేదు. ఉపయోగార్థమైనవి మాత్రమే భారత్ అభిలషిస్తున్నది." అని శ్రీ కృష్ణమాచారి విశదపరిచారు.

ఈ గోష్ఠిలో శ్రీ కృష్ణమాచారి ఇంకా ప్రత్యేకవిషయాలు వెల్లడించారు:

"ఇంత విలువకు ఆనగా ధరకు సాధారణ ఆయుధాలు కోరడం అంత ప్రయోజనకరం కాదు. జపాన్, బ్రిటన్‌లలో నిలవ వుండిపోయిన అదనంగా వుండిపోయిన యంత్ర పరికరాలు గురించి ఆలోచించవలసిందని అమెరికా ప్రభుత్వం భారత్‌ను కోరింది. వాటిధర మాత్రమే పరిమితం కావచ్చు. కాని భారత్‌కు అవి ఎంతైనా ఉపయోగం కాగలవు.

"సైన్యాన్ని రెట్టింపు చెయ్యడంవాము. ఈ లక్ష్యంలో నూటికి దాదాపు 66 వంతులు వచ్చే సంవత్సరంలోనే సాధ్యపడుతుంది. తక్కినది తదుపరి ఆచరణలోకివస్తుంది.

ఇక భారత వైమానికదళం పటిమ పెంచటానికి ఒక్కమాట కామన్‌వెల్త్.

భారతరక్షణపథకాన్ని అమెరికా సైనికప్రతినిధులు విభాగాలుచేశారు. వాటి నివ్వడం అంశం వారి పరిశీలిస్తున్నారు.

భూమినుంచి గగనంలోని లక్ష్యాన్నికొట్టే మిసైల్స్‌గురించి, రాకెట్లుగురించి భారత సైనికప్రతినిధులు ప్రస్తుతం పరిశీలనలు జరుపుతూవున్నారు. చైనావిమానాలకు సమాధానం చెప్పగలివే.

విమానదాడులకు సమాధానమివ్వడంలో నూటికి మారుపాళ్లు విజయవంతమయ్యే ఆయుధాలు ఎచ్చటాలేకపోయినప్పటికీ చైనాదాడులను ఎదుర్కొనగల, నివారించగల, అదుపుచెయ్యగల ఆయుధాలు పొందివుండాలని భారత్ ఆశిస్తున్నది.

"భారత్ కోరే సహాయాన్ని ధనరూపేణా తేల్చిచెప్పడం కష్టమేఅయినా 150 కోట్ల రూపాయలవరకు అది రాగలదనే ఆలోచన నరికాదనుకొంటాను.

ప్రస్తుత రక్షణపథకంలో నౌకాదళం అవసరాలుకాని, హిందూమహాసముద్రప్రాంత రక్షణ అవసరాలు కాని చేర్చబడలేదు.

"ఇదుగో మాకు ఇంతసహాయం కావాలి అని అమెరికాకు మేము చెప్పలేదు. అమెరికా ఇవ్వకపోతే చైనాతో శాంతిఒప్పందం చేసుకుంటామనీ అనలేదు. ఎందులో ఎవ్వరి గౌరవప్రతిష్ఠలుకాని, దబాయింపుకాని లేదు. ఒక్కటి మటుకు వాస్తవం. ఏమైనా సరే చైనాను ఎదిరించితీరేందుకే భారత్ కంకణబద్ధమైనది. అవసరమైతే మాకు మేమే రక్షణ ఏర్పాట్లు చేసుకోవలసి వుంటుంది. చేసుకొంటాము. అయితే అంతటి తెగింపుపరిస్థితి ఇంకా రాలేదనే నా అభిప్రాయం" అని శ్రీ టి. టి. కృష్ణమాచారి అన్నారు.

సైనిక సహాయంపై బ్రిటన్ అడ్డుపుల్లలు

భారత్‌కు ఎక్కువగా లభ్యమైతే హాంకాంగ్ ఏమౌతుందో అని తాపత్రయం

న్యూఢిల్లీ, మే 23:

చైనా దుర్మార్గమణను నిరోధించడానికిగాను భారత్‌కు ఇతోధికంగా సహాయంచేస్తే హాంకాంగ్‌నుగూర్చి చైనావారు ఏమి చేస్తారో అనే భయంలో బ్రిటన్ అమెరికాను వెనక్కులాగుతున్నదని శ్రీ టి. టి. కృష్ణమాచారి బృందానికి సన్నిహితులైన రాజకీయవర్గాలవారు చెబుతున్నారు.

అయితే వాషింగ్టన్‌లో శ్రీ కృష్ణమాచారి జరిపిన మంతనాలను గూర్చి సమీక్షిస్తున్న రాజకీయవర్గాలవారు మాత్రం, బ్రిటన్ వేస్తున్న ఈ అడ్డుపుల్లలకు అమెరికా తలఒగ్గినట్లు కన్పించడంలేదు. అంటున్నారు. భారతదేశానికి ఈ సందర్భంలో అధికంగా సైనికసహాయాన్నిచేస్తే, తమహాంకాంగ్ విషయంలో చైనావిపరీతంగా ప్రవర్తించవచ్చునని బ్రిటన్ భావిస్తున్నా, భారతదేశానికి సైనిక సహాయం చెయ్యడం విషయంలో బ్రిటన్ ఇస్తున్న సలహాలకు అమెరికా పెద్దగా తలఊపడంలేదనే అభిజ్ఞులు చెబుతున్నారు.

అయితే న్యూఢిల్లీ పథకాన్ని అనుసరించి భారతదేశం తనకు అవసరమని భావిస్తున్న 150 కోట్ల డాలర్ల ఆయుధసహాయాన్నిగూర్చిన వాదం ఇక్కడ అందరికీ ఇంకా తలకు ఎక్కలేదని ఇంత సహాయం అనవసరమని అమెరికా అధికారులుభావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈవిషయంపై ఆ పత్రిక వాషింగ్టన్ విలేఖరి ఇట్లా వ్రాస్తున్నాడు: "భారతదేశం కోరుతున్నట్లు చెప్పబడుతున్న 150 కోట్ల డాలర్లసహాయం యదార్థస్థితికి అనుసంధించిందిగా లేదని వాషింగ్టన్ అధికారులు భావిస్తున్నారు. అయితే వాషింగ్టన్ మంతనాలు భారత బృందంవారు తమకు ఇంత సహాయం కావాలని అడగలేదు. వారు మాట్లాడిన అంశాలలో ఇంత సహాయంయొక్క అవసరాన్ని సమర్థించే విషయం గూడా లేదు."

భారతీయవర్గాలవారు చెబుతున్నారంటే, ఈ 150 కోట్ల డాలర్లమొత్తము ఖచ్చితమైన మొత్తం అనుకోవలసిన పని లేదనీ భారత్‌కు అవసరమైన ఆయుధాలకు ఏరేటు విధిస్తారో దాన్నిబట్టి ఈ మొత్తాన్ని నిర్ణయించుకోవచ్చునని అంటున్నారు. చైనా దండయాత్ర సందర్భంలో సహాయం చేసినప్పుడు, ఆ యుధాలు ఎంతో తక్కువ ధరలకు సరఫరా చేయబడినాయని ఈ కొత్తఆయుధాలు అట్లా లభించకపోవచ్చునని అంటున్నారు.

చైనాసమాధాన్ని తట్టుకోడానికి భారతదేశానికి విధిగా ఎట్లాలేదన్నా 48 దాకా సూపర్‌సోనిక్ ఫైటరు విమానాలు కావలసి వుంటాయనీ, అనే దాదాపు 350 డాలర్లు దాకా అవుతాయనికూడా భారతవర్గాలవారు అంటున్నారు.

భారతదేశం తన విమానబలాన్ని బ్రిటిష్‌వారి హాకర్‌హంటర్ విమానాలతోనే బలపరత్చరం చేసుకోవడం మంచిదని అమెరికా విపుణులు సలహా ఇస్తున్నారు.

అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్

న్యూఢిల్లీ, మే 22: అకాలీ నాయకుడు సంత్ ఫతేసింగ్ జూన్ 2 న అజ్ఞాతకాసంలోంచి బయటికివచ్చినట్లు నేడు ఒక ప్రకటనజారీగింది. ఒక నెల క్రిందట సంత్ ఫతేసింగ్ ఎవరితోను చెప్పకుండా అజ్ఞాతవాసంలోకి వెళ్లారు.

ఎవరెస్ట్ శిఖరంపై అమెరికన్ జట్టుచే రెండవ విజయం

పశ్చిమ మార్గాన అధిరోహణ

ఖాట్మాండు, మే 23:

ఇంతవరకు ఎవ్వరూపోని పశ్చిమ మార్గాన్ని అనుసరించి అమెరికా ఎవరెస్టు ఆరోహకులలో రెండవజట్టుకు చెందిన శ్రీ హార్నీస్, శ్రీ అన్‌సోల్డ్‌లు నిన్న సాయంత్రం గం. 6-30 నిమిషాలకు ఎవరెస్టును అధిరోహించారు. ఈ నెలలో ఎవరెస్టుపై అమెరికన్‌లు సాధించిన విజయాలలో ఇది రెండవది. మొదటి విజయాన్ని మే 1 న ఒకజట్టు సాధించింది.

ఈ ఇద్దరు అమెరికన్ ఎవరెస్టు విజేతలు నిన్న ఆ శిఖరం అధిరోహించక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఎందుచేత నంటే, వారు దానిని అధిరోహించకుండా దిగి రావడానికి వీలులేని స్థితిలో పడిపోయారు. 2 వ శిబిరంనుంచి బయలుదేరి ఈ ఇద్దరు 12 గంటలు పాటు పైకి ప్రాకి ఎవరెస్టు శిఖరాన్ని సాయంత్రానికల్లా చేరుకున్నారు.

వీరు ఏ మార్గాన్నిబట్టి ఇప్పుడు ఈ శిఖరాన్ని అధిరోహించారో, అది పూర్తిగా కొత్తదారి, ఇంతవరకు ఎవ్వరు ఆ మార్గాన ఎవరెస్టు అధిరోహణకు పూనుకోలేదు. ఇదుచేత గూడా ఈ విజయం చరిత్రాత్మకము, విశిష్టము అవుతున్నది.

క్రిందటి గురువారంనాడు ఇక్కడ తుపాను రావడంవల్ల ఈ ఆరోహకుల అధిరోహణ పరికరాలు దెబ్బతిన్నాయి. ప్రాణవాయువు నిల్వలు గూడా కొంత అయినప్పటికీ భావించబడుతున్నది.

ఇంకో అమెరికన్ బృందం దక్షిణపు దిక్కు మార్గాన్నిబట్టి ఎవరెస్టు అధిరోహణకు ప్రయత్నం చేస్తున్నది. నిన్న ఉదయం రెండవ శిఖరంనుంచి వారి ఆ పుకోగమనం కన్పిస్తూవుంది.

ఆఫ్రికా నాయకుల సభలో చైనాకు చెంపపెట్టు

హెయిలీ సెలాసీచే బాండుంగ్ సూత్రాల ప్రస్తావనపై పరిశీలకుల వ్యాఖ్య

అడీస్ అబాబా మే 23:

బాండుంగ్ మహాసభ ఆశయాలకు అనుగుణంగా భారత, చైనాలు తమ సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకోవాలని ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ, నిన్న యిక్కడ ఆఫ్రికన్ అధినాయక మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ విజ్ఞప్తి చేశారు.

బాండుంగ్ మహాసభలో ఆసియా ఫ్రికా దేశాలు, విదేశ పాలనలోని తమ ప్రాంతాలు విముక్తికి కంకణం కట్టుకున్నాయనీ, బాండుంగ్ సభలో ప్రతిపాదించబడిన సూత్రాలు తమ కందరికీ శిరోధార్యంగా నిలచి ఉంటాయనీ ఆయన అన్నారు.

చక్రవర్తి హెయిలీ సెలాసీ చేసిన యీ విమర్శను, భారతదేశానికి వ్యతిరేకంగా చైనా యిక్కడ పాటిస్తున్న ప్రచార ఉద్యమానికి చెంపపెట్టుగా పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ సెలాసీ, యీ మహాసభలో పాల్గొంటున్న ఆఫ్రికన్ దేశాల అధినేతలను నుద్దేశించి ప్రసంగిస్తూ, "ఏకైక ఆఫ్రికన్ సంస్థ" నొకదానిని ఏర్పాటు చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

ఆఫ్రికాలో యిప్పుడు పొడచూపిన మూలాలను తొలగించటంగా, "మన సుందర యీ ఖండంలో సామ్రాజ్యవాదానికి అవకాశమివ్వకుండా ఆఫ్రికన్ సంస్థ మనకు కావాలి" అని అభిప్రాయపడ్డారు చక్రవర్తి. మన్కా చెప్పారు. నేటి నియమావళిలో రేటుగా నడిచే ఆఫ్రికన్ నిదులూరుకుని ఆమోదించటంకంటే యీ మహాసభకు హాజరైన 30 మంది ఆఫ్రికా నేతలను ఆయన కోరారు.

ఏకైక ఆఫ్రికన్ నిధులూరవాలని ఆమోదించకుండా యీ సభ సమాప్తం కారాదనీ, దానిని ఆమోదించటంలో యీ సభ విఫలంతే ఆఫ్రికాకు, ప్రజలకు తమ బాధ్యతలను నిర్వర్తించటంలో తాము విఫలులమైనట్లు అవుతుందనీ ఆయన హెచ్చరించారు.

మొరాంబిక్, అంగోలా, దక్షిణాఫ్రికాలలోని తమ సోదరులతో తాము తమ ఐకమత్యం, వారి స్వాతంత్ర్య పోరాటాన్ని తమ స్వంత పోరాటంగా చేయవలసి ఉన్నదని చక్రవర్తి ఉద్బోధించారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వం అనుసరిస్తున్న జాతి వివక్షణ విధానాన్ని ప్రస్తావించి ఆఫ్రికా అంతటా జాతి వివక్షతను పూర్తిగా నిర్మూలించాలని విజ్ఞప్తిచేశారు. దక్షిణాఫ్రికాలోని వర్ణవివక్షతను గురించిన విషాదవృత్తాంతం ఆఫ్రికన్ల మనస్సులో వెంటాడుతున్నంతవరకు ఆఫ్రికా రాజకీయ ఆర్థిక స్వాతంత్ర్యాలు 'అర్థరహిత' మన్నారు.

ఆఫ్రికన్‌దేశాల వివాదాలను శాంతియుతముగా పరిష్కరించటానికి ఒక ఆఫ్రికన్ అభివృద్ధి బ్యాంకును, ఒక యంత్రాంగాన్ని ఏర్పాటుచేయాలనీ గూడా చక్రవర్తి సూచించారు.

ఆఫ్రికా, ఆసియాతో సమైక్యంగా ఉండవలసిందనీ ఆయన అన్నారు.

ఈ సమావేశం మూడురోజులపాటు జరుగుతుంది.

అధ్యక్షుడు కెనెడీ సందేశం

వాషింగ్టన్ మే 23. స్వాతంత్ర్యము సమైక్యత, స్వేచ్ఛ యీ మూడిటిదేశాలు ఆఫ్రికా కొనసాగిస్తున్న పురోభివృద్ధి, మానవ చరిత్రాత్మక పోరాటాలు, సహిష్ణుత, అన్యోన్యత్వానికి అర్థాత్మికమని, అధ్యక్షుడు కెనెడీ, నిన్న ఆడీస్ అబాబాలో ప్రారంభమైన ఆఫ్రికా అధినాయక సభకు పంపిన ఒక సందేశంలో పేర్కొన్నారు.

ఆ ఫ్రికన్‌నాయకుల్లో వ్యక్తమవుతున్న యీ అపూర్వదీక్ష, ప్రపంచ వ్యవహారాలలో ఆఫ్రికన్ ప్రాముఖ్యానికి అద్భుత తార్కాణమని ఆయన అన్నారు.

కృశ్చేవ్ శుభాకాంక్షలు

మాస్కో, మే 22. నేడు ఆడీస్ అబాబాలో ప్రారంభమైన ఆఫ్రికన్ అధినాయకుల సమావేశానికి శ్రీ కృశ్చేవ్ శుభాకాంక్షలు తెలుపుతూ ఒక సందేశం పంపినట్లు సోవియట్ వార్తాసంస్థ టాస్ నేడొక ప్రకటన చేసింది.

అమెరికా సహాయంతో లడక్‌లో రోడ్ల నిర్మాణం

న్యూఢిల్లీ, మే 23: లడక్‌లో 550 మైళ్ళ పొడవు రోడ్లను నిర్మించటానికి ప్రస్తుతంఉన్న రోడ్లను బాగుపరచటానికి అమెరికా ప్రభుత్వం మరికొన్ని మందును తొలగించే పరికరాను రోడ్డు నిర్మాణ పరికరాలను పంపింది.

అమెరికన్ ఇంజనీర్ల బృందమొకటి ఇటీవలే లడక్ ప్రాంతం సర్వేను పూర్తిచేసింది. మంచును తొలగించి రోడ్లను ప్రయాణాలకు వీలుగాచేసే సమస్యను గురించి వారచట నిపుణులతో మాట్లాడారు.

ఈ కార్యక్రమాన్ని జూన్ మొదటి వారంలో ప్రారంభించాలని అనుకున్నారు.

అమెరికన్ నిపుణులు ఆ ప్రాంతంలోని రోడ్ల అభివృద్ధిగురించి ప్రస్తుతం నివేదికను తయారు చేస్తున్నారు. వారు ఆ నివేదికను సరిహద్దురోడ్ల సంస్థకు సమర్పిస్తారు, సంస్థ దానికి పూనుకుంటుంది.

అమెరికా యిచ్చిన 6 కోట్ల డాలర్లలో కొంతభాగాన్ని ఈ ప్రాజెక్టుకు అవసరమైన పరికరాలు, నిపుణులపై వెచ్చిస్తున్నారు. (సాఫెన్)

స్థిర సంకల్పముతో
కృషిచేసి
జాతి సమర్థతను
పెంపొందించండి



ఆఫ్గనిస్తాన్, ఇరాన్‌లలో పదకొండు రోజుల పర్యటన ముగించి ఢిల్లీకి తిరిగివచ్చిన రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌కు ప్రధాని నెహ్రూ స్వాగతం చెబుతున్నప్పటి చిత్రం.

మే 31 విడుదల



చిత్రకళా
సమర్పించు

కానిస్టేబులు కూతురు

డైరెక్షన్ .... తాపీచాణక్య రచయితలు.. సత్యం, సంజీవన్ ELEGANT

మాటలు ఆత్రేయ | పాటలు ఆత్రేయ, అనిసెట్టి, ఆంజనేయశాస్త్రి | సంగీతం గోవర్ధన్ | పాటోద్గాతలు అన్నయ్య, అళగప్పన్ | అర్థు | ఎడిటింగ్ N.M. శంకర్

డిస్ట్రిబ్యూటర్లు — ఆంధ్ర మరియు సీడెడ్: మెసర్స్ వాడాని ఫిల్మ్స్ ప్రైవేటు లిమిటెడ్, మద్రాసు - విజయవాడ.
నైజాం: చిత్రలోక్ 4-2-41 సుధాన్ రోడ్, సికిందరాబాదు.
మైసూరు: శారదా మూవీస్, బెంగుళూరు.

కావలెను

మా మేలు రకం దుప్పట్లు & బెడ్‌షీట్లకు కమీషన్‌మీద ఏజెంట్లు కావలెను. వివరములకు:
BALAGOPAL TEXTILES
P. O. Bhavani (via)
Erode, S. I.

అడ్వాన్సు పొందండి
300, 600 లేక 1200రూ॥, 50న.పై. 1రూ॥లేక 2 రూ॥వొప్పున ప్రతిరోజూ, రెండు యేండ్లలో తిరిగి చెల్లించు పద్ధతిపై పొందండి. కుర్తీలలోనే ఉత్తరాలు వ్రాయండి.
SUJATA (Pri) LTD.,
(40), Qutab Road, Delhi.

మంచి నాణ్యమైన వర్నిచరుకు

ట్యూబులర్ ఫోల్డింగ్ వర్నిచరును కొనండి

గాంధిగ్రాం హైస్కూలు, విశాఖపట్నం-5
కావలెను
(1) బి.ఇడి. సోషల్ స్టడీస్.
(2) ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (గ్రేడ్ I (హైయ్యర్ గ్రేడ్)
(3) గ్రేడ్ II తెలుగు పండిట్.
(4) హైయ్యర్ గ్రేడ్ సర్టిఫికేట్స్ మరియు టి.టి.సి. గల డ్రాయింగ్ మాస్టర్.
(5) సేవింగ్‌సందు టి.టి.సి. గల క్రాఫ్ట్ యిన్‌స్ట్రక్టరు.
డి.ఎ. కలుపబడిన గవర్నమెంటు స్కేలులో జీతం యివ్వబడును. దరఖాస్తులు తీసుకొనుటకు ఆఖరు తేది 31-5-63. దరఖాస్తులు కరస్పాండెంటు, గాంధీగ్రాం హైస్కూలు, గాంధీగ్రాం పి. ఓ., విశాఖపట్నం-5, వారికి పంపవలెను. దరఖాస్తు కాపీ డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్, విశాఖపట్నం, వారికి పంపితి

ఉప్పు సముద్రపు గట్టుకు మాత్రం
వల్ల మాల మట్టు చేపలు మందు 8-6-63తేదీన తినవలెను. చేపలందు, చిన్న మాత్రలు, పెద్ద మాత్రలు, ముఖ్యత లేమ్యాం. వెలకి 5 మందుల వెలరు 20-25. వ.పై. 1-75 బుకింగ్ పోస్టేజి. రు22-00 మనిఆర్డరు పంపవలెను.
యం. భాజాబేగ్, R.I.M.P.
M. V. Street, కడప (A.P)

శ్రీ వేంకటేశ్వర సంస్కృత హైస్కూలు, శ్రీవ్యాసాశ్రమము
పై హైస్కూలుకు యీ క్రింది ఉపాధ్యాయులు 63—64 సం॥నకు కావలెను.

	పురుషుడు	స్త్రీ
(1) హైస్కూలులో (టైండు గ్రాడ్యుయేటు	1 +	1
(2) పోషియల్‌లో (టైండు గ్రాడ్యుయేటు	1 +	1
(3) సంస్కృత సాహిత్య శిరోమణి	1 +	1
(4) హిందీ పండిట్ ...	—	1
(5) తెలుగు పండిట్ ...	—	1
(6) హైయ్యర్ (టైండు P. E. T.	1 +	1

చేరదలంచు అభ్యర్థులు తమ దరఖాస్తులు కరస్పాండెంటుగారికి (S. V. హైస్కూలు, శ్రీవ్యాసాశ్రమము, చిత్తూరుజిల్లా) ఒక కాపీయున్ను, శ్రీ ఇన్‌స్పెక్టరుగారికి (ఓరియంటల్ స్కూళ్లు, విజయవాడ) మరొక కాపీయున్ను, మరొకటి శ్రీ ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజి, చిత్తూరుకున్నునంపవలెను. దరఖాస్తులు, దరఖాస్తుదారుల స్వంత దస్తూరిలో నుండవలెను. పూర్తి అర్హతలుగలవారు దొరకనియెడల తదితరుల వివరములు గమనింపబడును. దరఖాస్తులలో తమ పూర్తి యోగ్యతలు, వయస్సు, కులము, యిదివరకు చేసిన సర్వీసు తెలుపవలెను.
కరస్పాండెంటు.

కావలెను
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంకేతిక విద్యా శాఖ డైరెక్టరు వారి కంట్రోలుక్రింద రిజిస్ట్రేజ్‌కాబడిన ఇండస్ట్రియల్ ట్రయినింగు స్కూలునందు 1963-64 సం॥లో ప్రవేశించి ట్రయినింగు పొందతలచిన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.
8 వ తరగతినుండి S. S. L. C. వరకు విద్యార్హతలుండవలెను. మగవారు 13 సం॥ నుండి 18 సం॥ వయస్సును, ఆడవారు 12 సం॥ నుండి 17 సం॥ల వయస్సు కలిగి యుండవలెను.
2 సం॥ల కాలపరిమితిగల సర్టిఫికెట్టు కోర్సులు.
I వీవింగు, స్పిన్నింగు (కం) అగ్రికల్చరు (మగవారికి మాత్రమే).
II కటింగ్ అండ్ టైలరింగు (ఆడవారికి మాత్రమే) (ఎంబ్రాయిడరీ, నీడిల్‌వర్కు అండ్ డ్రస్ మేకింగ్ సబ్జక్టులతోసహా)
3 సం॥ల కాలపరిమితి గల సర్టిఫికెట్టు కోర్సు.
III కార్పెంటరీ (వడ్రంగము) మగవారికి మాత్రమే)
ప్రాస్పెక్టస్‌ను, దరఖాస్తుఫారము, మిగతా వివరములు రు. 1 (M.O ద్వారా) చెల్లించి పొందవచ్చును.
SUPERINTENDENT,
Industrial Training School,
Nagulapadu (P. O.)
(via) Pedanandipadu
Bapatla (Taluk) Guntur (Dt.)

సిహెచ్. డి. డిగ్రీ

హైదరాబాదు, మే 21: పాంతీయ పరిశోధన ప్రయోగశాలలకు చెందిన శ్రీ ఆనంద్ కుమార్ జైస్వాల్ జంతుశాస్త్రంలో సమర్పించిన థీసిస్‌కు ఉస్మానియా విశ్వ విద్యాలయం సిహెచ్. డి. డిగ్రీని ప్రదానం చేసింది.

ఉర్దూసాహిత్య సదస్సు

హైదరాబాదు, మే 21: ఇచట మే 18 19 తేదీల్లో ఉర్దూ సాహిత్య సదస్సు జరిగింది. హైదరాబాదులోని ప్రసిద్ధకవి, శ్రీ మక్దూదమ్ మొహియుద్దీన్ అధ్యక్షత వహించారు.

కావలెను
బొబ్బిలి, సి. బి. మిషన్, బాలికా మాధ్యమిక పాఠశాలకు (1) అర్హతగల గ్రేడు II తెలుగు పండితురాలు, (2) ఫిజికల్ ట్రెయినింగ్ మరియు డ్రాయింగులో అర్హతలు గల ఉపాధ్యాయురాలు, (3) ప్రవారక్ ట్రెయినింగ్ పొందిన హిందీ పండితురాలు కావలెను.
1-6-63 వ తేదీలోపుగా కరస్పాండెంటునకు దరఖాస్తు పంపుకొనుచు, కాపీని, బాలికా పాఠశాలల ఇన్‌స్పెక్టర్‌గారికి, రాజమండ్రి, పంపవలెను.

వాచీలు
విద్యార్థులకు, నర్సులకు & డాక్టర్లకు రోల్డ్ గోల్డ్ 5½ సెంటర్ సెకండ్ లివర్ మినియేచర్ రిస్ట్‌వాచీ సిమియర్ ఇటీవలనే వచ్చినది. ధర రు. 100. సెంటర్ సెకండ్‌లేని ఇటువంటి వాచీల ధర రు. 80. పోస్టేజి ఉచితం. ఒక సంవత్సరము గ్యారంటీ.
GANI & SONS
Madras & Bangalore.

బెండరు సోటీసు
ఫస్లీ 1373 నకు (తేదీ 1-7-63 మొదలు 30-6-64వరకు) కైచైటర్లు డూప్లికేటర్లతోసహా స్టేషనరీ సామానులను సప్లయిచేయుటకు నిర్ణీతఫారములలో, సీలు చేయబడిన బెండర్లు డూప్లికేట్లలో ఈ ఆఫీసువకు తేదీ 31-5-63 మ॥ 3 గంటలకు గాని అంతకుముందుగాని పంపగోరడమైనది.
బెండరుఫారములు మరియు షరతులకై రు. 2/- ఎం. ఓ. లేక క్రానుచేయించిన పోస్టలుఆర్డరు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టి.టి. దేవస్థానములు, తిరుపతి వారి పేరునకు పంపి, పొందవచ్చును.
టి.టి.డి. ఆఫీసు, తిరుపతి. } పి. అన్నారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ప్రకటన
శ్రీ బాల సరస్వతి శ్రీ సమాజము (తణుకు, ఏలూరు॥జిల్లా) లో 1-6-63 తేదీ నుండి ప్రారంభింపబడే సంక్షిప్త మెట్రిక్ పరీక్షకు తరిఫీదు పొందుటకు 20-35 ఏండ్ల వయస్సుగల అనాథలు, వితంతువులు, పరిత్యక్తులనుండి దరఖాస్తులు కోరడమైనది. అభ్యర్థులు మూడవ ఫారంలో కృతార్థులై ఇంగ్లీషు భాషలో తుది తరిఫీదు యుండవలెను. ఉచిత భోజనము, వసతి నదుపాయములుగలవు. వివరములు తక్షణము వ్రాసి తెలిసికోవలెను.

నేటినుండి
సెలెక్ట్ (మద్రాసు) లో
రోజు 2-45, 6-15, 9-45 గం.కు
అవార్డు పొందిన చిత్రం
రాఖి
1962 సం॥ మేటిచిత్రం
తారాగణం: అవార్డు పొందిన అశోక్‌కుమార్, ప్రదీప్‌కుమార్ వహీదా మరియు అవార్డు పొందిన మహమూద్.
డైరెక్షన్: ఎ. భీమ్‌సింగ్
సంగీతం: రవి
ఆదివారం ఉ॥ 10 గంటలకు
శాంతి నివాసం (తెలుగు)

డైరెక్టరేట్ జనరల్, ఆర్డినెన్సు ఫ్యాక్టరీలు
6, ఎస్‌ప్లనేడ్ ఈస్ట్, కలకత్తా-1.
ప్రభుత్వమువారిచేత సప్లయి చేయబడు కత్తిరించిన భాగములనుండి మరియు అలంకార అయిటముల నుండి దుస్తులు కుట్టుటకు డైరెక్టర్ జనరల్, ఆర్డినెన్సు ఫాక్టరీస్‌వారి చేత సీలువేయబడిన టెండర్లు 18-6-63 తేదీ ఉ॥ 11 గంటలవరకు అందుకొనబడును. నమూనాలను (ఎ) డైరెక్టరేట్ జనరల్, ఆర్డినెన్స్ ఫాక్టరీస్, కలకత్తా (బి) క్లోతింగ్ ఫాక్టరీ, అవడి, మద్రాసు (సి) వోర్‌నెస్ & షేడ్లరీ ఫాక్టరీ, కాన్పూర్ (డి) ఆర్డినెన్సు క్లోతింగ్ ఫాక్టరీ, షాజహాన్‌పూర్ (ఇ) ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ జనరల్ స్టోర్సు బొంబాయి (ఎఫ్) ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ జనరల్ స్టోర్సు, అనంద్‌పర్‌భాత్, న్యూఢిల్లీవారి వద్ద చూచుకొనవచ్చును. టెండరు ఫారములకై దరఖాస్తుచేయుచు వాటి ఖరీదుక్రింద రు. 15-రొకము లేక మనిఆర్డరు (ఈ సొమ్ము తిరిగి రాదు) ద్వారా చెల్లించి పొందవచ్చును. టెండర్లు తేదీ 18-6-63 న మ॥2-30 గంటలకు తెరువబడును. ఇతర వివరములకు తేదీ 18-5-63 ఇండియన్ గెజెట్ జర్నల్ ను చూడండి. DA-I(215)/15

దేశంలోని వివిధప్రాంతాలనుంచి ఢిల్లీకి చేరి, తన భవనంముందు బంగారం కంట్రోలువిధానానికి వ్యతిరేకంగా ప్రదర్శనలుచేసిన స్వర్ణకారుల సమావేశంలో ప్రధాని శ్రీ నెహ్రూ ప్రసంగించారు.

రాష్ట్ర వార్తలు

నెల్లూరుకు ముఖ్యమంత్రి ప్రభృతుల రాక

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, మే 20: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగార్లు తిరుపతినుండి గత రాత్రి ఇక్కడకు వచ్చారు. నేటి ఉదయం ప్రణాళికల మంత్రి డా. ఎం. చెన్నారెడ్డి నెల్లూరు వచ్చారు. ముఖ్యమంత్రి ప్రభృతి లందరికి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి, జిల్లా పరిషత్ అధ్యక్షుడు, శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి, శ్రీ గోపాలకృష్ణారెడ్డి, శ్రీయుతులు వై. కృష్ణయ్య, పి. వెంకటస్వామి రెడ్డి, వి. కృష్ణయ్య, ఆది నారాయణరెడ్డి, ఎం. వి. రాజగోపాల్ (జిల్లా కలెక్టరు కృష్ణమూర్తి (జిల్లా పోలీసుసూపరింటెండెంట్), పేరూరు లక్ష్మణగుప్త (మున్సిపల్ చైర్మెన్) కాట్రా ఆదినారాయణగార్లు స్వాగతం చెప్పి, పూల మాలలు వేశారు. నెల్లూరు సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షుడు శ్రీ దువ్వూరు బలరామిరెడ్డి నేటి ఉదయం మంత్రులకు అల్పాహార విందు చేశారు.

కాకినాడ మున్సిపల్ పన్నుల అప్పీలు సంఘం

అధికారాల రద్దుకు సంజాయిషీ తాఖీదు

కాకినాడ, మే 20: కాకినాడ పురపాలక సంఘం పన్నుల అప్పీలు సంఘం నివాక్షాధికారాలను ఒక సంవత్సరంపాటు ఎందుకు రద్దు చేయరాదో తెలియజేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం పురపాలక సంఘానికి ఉత్తర్వు జారీ చేసింది.
వివరితంగా హెచ్చించిన ఇండ్ల పన్నుల విషయమై కొందరు అర్జీలు పెట్టుకొనగా, పురపాలక సంఘం తాలూకు పన్నుల అప్పీల్ల నివారణ సంఘం ఆ అర్జీలను నివారించి ఉదారంగా పన్నులను తగ్గించింది. ఈ తగ్గింపును ఆక్షేపిస్తూ, పన్నుల అప్పీలు నివారణ సంఘం నిర్ణయాల ద్వారా పురపాలక సంఘం ఆదాయం తగ్గినదని తెలియజేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం పై విధంగా సంజాయిషీ కోరింది. 239 ఇళ్ల పన్నుల తగ్గింపును ప్రభుత్వం ఉదహరించింది.
మునిసిపల్ కమిషనర్ నివేదికపై ప్రభుత్వం ఇట్టి ఉత్తర్వును జారీ చేసి ఉండవచ్చునని భావిస్తున్నామని, ఆ యా సందర్భాలలో అప్పీలు కమిటీ ఎందుకు పన్నులు తగ్గించిందో తమతో చర్చించకుండా కమిషనర్ అట్టి రిపోర్టు పంపవలదం శోచనీయమని అప్పీలు కమిటీ అభిప్రాయపడినదని, అప్పీలు కమిటీ కన్వీనరు శ్రీ తల్లా ప్రగడజగన్నాథరావుతెల్పారు.
అన్ని సందర్భాలలోను ప్రత్యక్షంగా వివారణ జరిపిన పిమ్మటనే ఉచితమైన రీతిని పన్నులు తగ్గించటం జరిగిందని ప్రభుత్వానికి పన్నుల అప్పీలు కమిటీ సమాధానంగా తెలియజేసింది. బిల్లు కలెక్టర్ల భోగట్టాను ఆధారంగా తీసుకొని, మునిసిపల్ రెవెన్యూ అధికారులు నమర్థించటానికి వీలులేనంత ఎక్కువగా ఇళ్ల పన్నులు పెంచినట్లు తమ విచారణ జరిపిన పిమ్మట తెలిసిందని కూడా పన్నుల అప్పీలు సంఘం ప్రభుత్వానికి నివేదించినట్లు తెలుస్తోంది.

బాపులపాడు రేడియోగోష్ఠి

హనుమాన్ జంక్షన్, మే 22: ఈ నెల 14 న బాపులపాడు గ్రామంలో రేడియో గోష్ఠి జరువబడినది. ఈ గోష్ఠి ఆవశ్యకతను గూర్చి సాంఘిక విద్యా ప్రచారకుడు శ్రీ ఆర్. ఏకాంబరం, స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. బసవయ్య, జి. గోపాల కృష్ణయ్యగారులు మాట్లాడినారు.
ఈ గోష్ఠి కి స్థానికపంచాయతీ అధ్యక్షులు శ్రీ యం. సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు.

కణేకల్లు, మే 22: అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా కణేకల్లు నాన్‌బ్లాక్ ప్రాంతములోని శ్రీధరఘట్టం, పెద్దకౌరుంట్ల, ఉద్రిపోలు. డి. కొండాపురం, గోపులాపురం, జంజరాంపల్లి పంచాయతీలు 1962-63 సంవత్సరపు పన్నులు నూటికి నూరుపాళ్లు వసూలు చేసినవి.

కళ్యాణదుర్గం తాలూకా స్వర్ణకారుల అవస్థ

సహాయంకోసం అధికారులకు విజ్ఞప్తి

కల్యాణదుర్గము, మే 22: బంగారు కంట్రోలు ఉత్తర్వుల ఫలితంగా పనులుపోయి, తిన తిండిలేక అల్లాడిపోతున్న తమకు వెంటనే సహాయము చేయవలసిందిగా కోరుతూ కల్యాణదుర్గం తాలూకా స్వర్ణకారులు తహసీల్దారుకు, కేంద్ర ఎక్సయిజు సబ్-ఇన్‌స్పెక్టరుకు విజ్ఞాపనపత్రాలు సమర్పించారు.
స్వర్ణకారులసంఘం వారు ఊరేగింపు జరిపారు. వారి కోర్కెలమీద అధికారులకు నివేదిస్తామని, శివయ్య జమా భూములు పాగువేసుకునేందుకు ఆ మతులు సంజూరయ్యేట్లు చూస్తానని తహసీల్దారు స్వర్ణకారులకు హామీ యిచ్చినట్లు తెలుస్తోంది. ఇకముందు తీసుకోవలసిన చర్యల విషయమై ఆలోచించేందుకు జూన్ 3 వ తేదీన సర్వ సభ్య సమావేశాన్ని జరిపేందుకు స్వర్ణకారుల సంఘం నిశ్చయించింది.

సంగీత నాటక పోటీల ఫలితాలు

కాకినాడ, మే 20: మండల స్థాయిలో ఈనెల 11, 12 తేదీలలో కడప హైస్కూలు భవనంలో జరిగిన సంగీత నాటక పోటీలలో ఉత్తమ స్థానాలను పొందిన వారికి ఇటీవల బహుమతి ప్రదానం జరిగినది. బహుమతి ప్రదానోత్సవానికి శ్రీ సి. వివేకానందమూర్తి అధ్యక్షత వహించారు.
ఏలూరు మున్సిపల్ హైయ్యర్ సెకండరీ పాఠశాల, తూర్పు గోదావరి జిల్లా పరిషత్తు కరవ పాఠశాల, శ్రీకాకుళం బాలికోన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. శ్రీకాకుళం బాలికోన్నత పాఠశాలవారు ప్రదర్శించిన "వీర మాంగాళ్యం"ను ఉత్తమ నాటకంగా పరిగణించి, ప్రథమ బహుమతి నిచ్చారు. ఏలూరు మున్సిపల్ హైస్కూలు విద్యార్థులు ప్రదర్శించిన "దేశంకోసం" అనే నాటకానికి ద్వితీయ బహుమతి లభించింది. కుమారి ఆర్. సుందరంకు ఉత్తమ నటనకు, ప్రధానోపాధ్యాయిని కుమారి సీ. సత్యవతికి ఉత్తమ రీతిని దీర్పాటు చేసినందుకు (శ్రీకాకుళం జిల్లా బాలికోన్నత పాఠశాల) బహుమతులు లభించాయి. ఏలూరు హైస్కూలు విద్యార్థి వి. కె. బాబురావు ఉత్తమ సంగీతపాటకుడుగా యోగ్యతాపత్రం పొందారు. (స్వ. వి.)

కోసరాజు వేంకటకృష్ణయ్య మృతికి సంతాపం

గుణదల, మే 22: గుంటూరు జిల్లా బ్రాహ్మణ కోడూరు హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ కోసరాజు వేంకటకృష్ణయ్య మృతికి సానుభూతిని తెలియజేస్తూ శ్రీ అట్లూరి పురుషోత్తమ్ యిలా వ్రాస్తున్నారు:
"విడుదలలు వాస్తవ్యులైన శ్రీ కోసరాజు వేంకటకృష్ణయ్య యిటీవల గుండెపోటు వల్ల సరమపదించటం గుంటూరుజిల్లా ఉపాధ్యాయులకు, విద్యార్థి లోకమునకు తీరనిలోటు. శ్రీ వేంకట కృష్ణయ్య ఆదర్శ ఉపాధ్యాయుడుగా, నిరాడంబరజీవిగా, గర్వమెరుగని ప్రధానోపాధ్యాయుడుగా, వినయవంతుడైన పెద్దగా, సత్యప్రియుడుగా, మర్మమెరుగని స్నేహితుడుగా ఎందరినో ఆకర్షించారు. వారి కుటుంబమునకు ఉపాధ్యాయలోకము తరఫున నా హృదయపూర్వక సానుభూతి. వారి ఆత్మకు శాంతి కల్గుగాక.

శ్రీ కాకుళం

పి. ఎస్. ఎస్. మున్సిపల్ చతుర్థ వార్షికోత్సవము పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఎం. రామారావు అధ్యక్షతన జరిగినది. జిల్లా విద్యా శాఖాధికారి శ్రీ కె. బాపయ్య, శ్రీ పి. వి. ఎస్. చలపతిరావు, శ్రీ పి. సీతారామయ్యగార్లు ఉపన్యసించారు. శ్రీ ఎం. రామారావు విద్యార్థులకు బహుమతులను పంచిపెట్టారు. (స్వ. వి.)

ఇట్మాండు, మే 20: నడ్మెను అక్రమంగా ప్రకటిస్తామని ప్రభుత్వం హెచ్చరించినా, సేపాల్ విద్యార్థులు తమ సమ్మెను కొనసాగిస్తూనే వున్నారు. పైగా ఈ సమ్మె ఇప్పుడు ఎక్కువ పాఠశాలలకు వ్యాపించింది. ప్రభుత్వం ఈ అన్ని పాఠశాలలపై పోలీసు కాపలాపెట్టింది.

క్రీడారంగం

వింబుల్డన్ పోటీలకు మిస్ మోత్రా, జస్టిన్ సింగ్

జూనియర్ల ఎన్నికపై కార్యదర్శి వివరణ

న్యూఢిల్లీ, మే 22: పదిహేను సంవత్సరాల వయసుకల ఢిల్లీ ఆటగాడు జస్టిన్ సింగ్, 16సంవత్సరాలవయస్కుడైన బొంబాయి ఆటగాడు శ్యామ్‌మిస్త్రీతో ఈ సంవత్సరపు ఇంటర్నేషనల్ లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్ జూనియర్ పోటీలోని భారత్ ప్రతినిధులుగా పాల్గొంటారని అఖిల భారత్ లాన్ టెన్నిస్ సంఘ కార్యదర్శి శ్రీ సువంత్ మిశ్రా నేడిక్కడ ప్రకటించారు.
బరోపాలో జరిగే మరికొన్ని టోర్నమెంటులలో కూడా భారత జూనియర్ ఆటగాళ్ళు పాల్గొనగలరని శ్రీ సువంత్ మిశ్రా తెలియజేశారు.
భారత సీనియర్ల జట్టుకు శ్రీ ఆర్. కృష్ణన్, జె. ముఖర్జీ, ఫిలారీ ఈవరకే ఎన్నికైనారు.
మొత్తం భారతజట్టుకు శ్రీ ఆర్. కృష్ణన్ కెప్టెన్‌గా వ్యవహరిస్తారు.
ఈ సందర్భంలో అక్తార్ ఆలీ వింబుల్డన్ పోటీలకు వెళ్ళటంలేదు.
జూనియర్ జట్టు వెంటమే నేజర్‌గా శ్రీ స్టాన్లీ ఎడ్వర్డ్స్‌ను కాని, శ్రీ రణ జీత్ సింగ్ సుకాని సంపేందుకు యోచిస్తున్నారు.
భారతజట్టు మే మాసాంతంలోనే బయలుదేరనున్నది:
1965 నుంచి డేవిస్‌కప్ పోటీలలో భారత జట్టుకు ఎవరు బాగా సరిపోతారు. అన్న విషయం దృష్టిలోపెట్టుకొని జస్టిన్‌ను, మోత్రాను ఎన్నుకొన్నామన్నారు. విజయధాన్, ఎస్. పి. మిశ్రాలు పై ఇద్దరికంటె, నమర్థులైనప్పటికీ 1965 అవసరాలదృష్ట్యా పై ఎన్నిక జరిగినట్లు శ్రీ సుమంత్ మిశ్రా తెలియజేశారు.
శ్రీ స్టాన్లీ ఎడ్వర్డ్స్ 10 రోజులపాటు జూనియర్ ఆటగాళ్ళకు శిక్షణ నిచ్చి వారి ప్రజ్ఞా ప్రాభవాలపై వివరాలు అందజేసిన మీదట పై ఎన్నిక జరిగింది.

ఆంధ్ర కబడ్డీ టీము ఎన్నిక

విజయవాడ; మే 23: అల్వాబాద్‌లో జరుగనున్న జాతీయకబడ్డీ పోటీలలో పాల్గొనే ఆంధ్ర రాష్ట్రం తరఫున పోటీ చేసేందుకై క్రింది జట్టు ఎన్నికైనది.
క్రీడాకారులు ఎస్. సాంబయ్య (కెప్టెన్), బి. రాజారావు, ఎస్. వాగేశ్వరరావు, ఎస్. సత్యనారాయణ, ఎస్. రంగారావు, వి. బసవయ్య, కె. రంగారావు.
మేనేజర్: పి. హెచ్. మాధవరావు.
శిక్షకుడు టి. అవధాని.

హనుమకొండ గ్రీన్ క్లబ్ పోటీలు

హనుమకొండ, మే 22: స్థానిక గ్రీన్ క్లబ్ ఆధ్వర్యాన జరిగిన గ్రీన్స్ పోటీలలో గెలుపొందిన వారికి 18 వ తేదీన జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ పి. ధర్మారెడ్డి బహుమతులు పంచిపెట్టారు. శ్రీ మహమ్మద్ మహబూబ్‌తారీ (క్లబ్బు క్రీడ విభాగం అధ్యక్షుడు) క్లబ్బు కృషిని సమీక్షించారు. కార్యదర్శి నివేదిక చదివారు.
పోటీలలో గెలుపొందినవారి ద్వితీయస్థానం పొందినవారి వివరం.
చతురంగం (1) మహమ్మద్ హబీబుల్లా (2) ఏ. ఎస్. పి నాథ్,
క్యారమ్స్; సింగిల్స్-(1) మహమ్మద్ హబీబుల్లా (2) కె. ప్రసాదరావు (డబుల్స్) (1) నాథ్, హబీబుల్లా (2) విఠలరావు, లక్ష్మణరావు.

బొంబాయి మార్కెట్

బొంబాయి, మే 23:

వెండి రెడీ	రు.231.00

ఆకాశవాణి

(తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.1

శనివారం, మే 25

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తిముక్తావళి 7-15 వస్త్రతాంశం 7-20 సంగీత శిక్షణ 7-30 బృందగానం 7-45 భజన్‌గీత్ 8-15 విజయవాడ వలె 9-00 ప్రసార సమాప్తి.
మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం సామరస్యము, నాటిక 1-00 నవితావాణి (విజయవాడనుండి రిలే) 1-30 లలిత సంగీతం: వోలేటి వె. కోటేశ్వర్లు, ఎం. సత్యం 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె 2-30 ప్రసార సమాప్తి. 3-30 బాలవనం, పిల్లల కార్యక్రమం 4-00 ప్రసార సమాప్తి.
సా॥ 6-00 స్థానిక ప్రకటనల కార్యక్రమ వివరణ 6-05 ప్రాం. వా. 6-20 నవరస్, ఉర్దూలో మాగజైన్ కార్యక్రమం 7-15 ఖవ్వాలి 7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 7-30 బి వలె 7-45 అభిజ్ఞాల అభిప్రాయం 8-00 (ఉర్దూ) ప్రసంగము 8-10 సరోజనంగీతం 8-15 ఆంగ్ల ప్రసంగం 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-40 విరాసు సంగీతం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 ఉ. వా. 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం టి.ఎన్. రాజరత్నంపిళ్లై: నాదస్వరం (ఢిల్లీనుండి రిలే) 11-05 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)
60.12 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.
(49. 02 మీటర్లు)
8-00 ఎ వలె 9-00 ప్రసార సమాప్తి.
(42.02 మీటర్లు)
మ॥ 12-30 ఎ వలె 2-00 వాతావరణ సూచన 2-30 ప్రసార సమాప్తి.
(50.12 మీటర్లు)
సా॥ 6-00 ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రసంగం (విజయవాడనుండి రిలే) 7-45 ఎ వలె 8-00 రాగ లక్షణం; ఊర్మిళ 8-15 ఎ వలె 9-15 భారతదేశం చైనాభూతం 9-30 ఎ వలె 10-05 వాతావరణసూచన జనగణమన ప్రసారసమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం 6-55 సూక్తిముక్తావళి 7-15 నేటివిశేషం 7-20 సంగీత శిక్షణ 7-30 వాద్యబృందం 8-15 దేశభక్తి గీతాలు 8-30 శ్రీర్కాళి ఎన్. గోవిందరాజన్ 9-00 ప్రసార సమాప్తి.
మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 నవితావాణి స్త్రీల కార్యక్రమము 1-30 భారత దేశము: చైనాభూతం రూపకం 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమం 3-00 ప్రసార సమాప్తి.
సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-20 గ్రామస్థుల కార్యక్రమం నాగార్జునసాగర్ ప్రాజెక్టు రూపకం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 దేశరక్షణ, మన కరవ్యం ప్రసంగం పి. ఆర్. వార్త

7-45 అభిజ్ఞాల అభిప్రాయము (హైదరాబాద్‌నుండి రిలే) 8-00 ఫిల్మ్ సంగీతము 8-15 (న్యూఢిల్లీనుండి రిలే) 8-30 (న్యూఢిల్లీనుండి రిలే) 8-40 లలిత సంగీతం 8-55 నేటి ముఖ్యాంశాలు 9-15 భారతదేశం: చైనాభూతం 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం టి ఎన్. రాజరత్నంపిళ్లై వాదస్వరం (ఢిల్లీనుండి రిలే) 11-05 వాతావరణ సూచన జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది స్పీడ్‌లో 7-00 అరుణ్ పాట్కు మత గ్రంథపఠనం 7-05 వాద్యసంగీతం 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 ఉ. వా. 7-30 శ్రేయిది కురిప్పుగో 7-35 రాజలక్ష్మి నారాయణన్ 8-00 మధుర గీతం 8-15 ప్రసారసమాప్తి.
మ॥ 1-00 కదంబం 1-30 గాన మంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణసూచన, 2-00 ఉ. వా. 2-10 వాద్యగోష్ఠి 2-25 కె. వి. లక్ష్మి 3-00 ప్రసార సమాప్తి.
సా॥ 5-30 వెల్లూర్ టి. ఆర్. వి. రాఘవులు క్లారినెట్ 6-05 ప్రాంతీయ శ్రేయిదిగో 6-20 గ్రామస్థులకు (తిరుచ్చి నుండి రిలే) 7-15 ఉ. వా. 7-30 టి. కె. గోవిందరావు ఎస్. ఎస్. ఆనంతరామన్ వయొలిన్ 8-30 రేడియో న్యూస్‌రీల్ (ఢిల్లీనుండి రిలే) 8-40 గోటువాద్యం: నిలయ విద్వాంసులు 9-00 సంగీతామృతం డి. వకులమ్ 9-15 మధురగీతం 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము టి. ఎన్. రాజరత్నంపిళ్లై వాదస్వరం (ఢిల్లీనుండి రిలే) 11-00 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)
(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 మద్రాసు ఎ వలె 7-15 సుప్రభాతం సంస్కృత కార్యక్రమం 7-30 ఎ వలె 8-15 ప్రసార సమాప్తి.
(211.3, 60.98 మీ.)
మ॥ 1-00 ఎ వలె 1-40 గీతమంజరి 2-00 గీతమంజరి 2-00 ప్రసారసమాప్తి. 3-00 పిల్లల కార్యక్రమం 3-40 ముత్తు క్యూవియల్ 4-30 ప్రసార సమాప్తి.
(211.3, 60.98.

ఉపరాష్ట్రపతి డా॥ జకీర్ హుస్సేన్ ఈనెల 17-వ తేదీన హైదరాబాద్‌లో ఆంధ్రమహిళాసభ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. గవర్నర్ శ్రీ నగేశ్‌ను, సభ స్థాపకురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌ను చిత్రంలో చూడవచ్చు.

భారత రాజ్యాంగ వ్యవస్థలో గోవాకు ప్రత్యేక ప్రతిపత్తి

నెహ్రూ ప్రకటన: పజాభీష్టానికి వ్యతిరేకమైన ఏ పనీ చేయబోమని ప్రధానమంత్రి హామీ

పాంజిమ్, మే 22:

గోవా ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా యీ యూనియన్ ప్రాంతంలో పరిపాలనా సంబంధమైన మార్పులుగాని మరే యితర మార్పులుగాని ప్రవేశపెట్టటం జరుగదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడిక్కడ కంపాలా క్రికెట్ మైదానం వద్ద బ్రహ్మాండమైన ఒక బహిరంగసమావేశంలో ప్రసంగిస్తూ గోవా ప్రజలకు హామీ యిచ్చారు.

భారత యూనియన్‌లో గోవాకు ప్రత్యేక ప్రతిపత్తి ఉండాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందంటూ గోవాకు ఒక విశిష్టమైన వ్యక్తిత్వం ఉన్నదనీ ఆ ప్రత్యేక విశిష్టతను తీసి వేయటం భావ్యంకాదనీ ప్రధాని అన్నారు.

పార్లమెంటు సభ్యుడు డా. ఏ. డి. గైటాండే అధ్యక్షత వహించిన యీ సమావేశానికి 20 వేలపైగా జనం వచ్చారు. గోవా చరిత్రలో యింత బ్రహ్మాండమైన సమావేశం జరగటం అపూర్వమనీ ఆయన తెలిపారు.

శ్రీ నెహ్రూ తమ ప్రసంగంలో యింకా యీ విధంగా చెప్పారు.

"గోవా ప్రజలమీద ఏదీ బలవంతంగా రుద్దటం భారత ప్రభుత్వ అభిమతంకాదు. తాము కోరిన మార్పులను తీసుకురావటం వ్యయంగా ప్రజలే నిర్ణయించుకొన వలసి ఉంటుంది.

భారత్, విభిన్న రీతోష్ణ పరిస్థితులు, విభిన్న మతాలూ, విభిన్న భాషలు గల దేశం. అయితే యీ భిన్నత్వంలోనే ఏకత్వం ఉంది. భారత ఉక్కపై అమూల్యమైనది. మహాత్మ్యమైన భారతీయ వారసత్వం, ప్రజలకు సహజాన్ని బోధించింది. ఒక మనుష్యుడు నుంచి మానవుని మతాన్ని మన్నించాలని అశోకుని శిలాస్తంభాలమీద చెక్కబడి ఉంది.

భారత వారసత్వంలో యిదొక విశిష్టమైన విషయం. గోవా వారసత్వం గూడా యిదే విధ్యాన్ని బోధిస్తున్నది."

ప్రజలు స్వల్పమైన స్థానిక సమస్యలపై తమ శక్తి యుక్తులను ధారపోయటం తగదనీ, విజ్ఞానికి యీ చిన్న చిన్న వాటిని అప్రాధాన్యతలను సరిచేయడంకు వివేచనా పోతున్నదనీ గోవా మరింత సంపన్నత చేయటానికి కృషిచేయాలి.

గోవాలో కొంకణిభాష విరివిగా ఉపయోగించబడుతున్నది. దానికి ఒక ప్రత్యేక స్థానం ఉంది, మరాఠీకి పోటీగా కొంకణి విరివిగా, కొంకణికి పోటీగా మరాఠీగాని ఉనికిగోలపటం అసంగతమైన పని" అన్నారు. గోవా ప్రజలు గోవాను, భారత్‌ను కలిపి దృష్టిలో ఉంచుకోవాలనీ భారత్ లభిస్తుంది గోవాకు గోవా పొందించగల అభివృద్ధి భారత్‌కు ప్రయోజనకరంగా ఉంటాయని ప్రధానమంత్రి మాట్లాడారు.

ఎంతోకాలంగా గోవాను దర్శించాలని అనుకుంటున్నానంటూ, గోవా, మిగతా భారత కుటుంబంతో చేరినప్పటినుంచి త్వరలో యిక్కడికి వచ్చి మాడటానికి అవకాశం కోసం చిరకాలం నిరీక్షిస్తూ వచ్చానని ఆయన చెప్పారు.

చైనా దురాక్రమణ దృష్ట్యా రోజూ కనీసం గంట గడటకు అత్యంత క్లిష్టమైన నిర్ణయాలు చేయవలసి రావటంవల్ల ఢిల్లీ విడిచి రావటం తనకు కష్టమైందన్నారు.

చైనా దురాక్రమణను ప్రస్తావించి ఒక బలిష్ఠమైనదేశం భారత దేశంపై దాడి చేసిందనీ ఆ ప్రమాదం యింకా అట్లాగే ఉన్నదనీ ప్రధాని చెప్పారు.

చైనా మహోదృష్టంగా ప్రవర్తించిందన్నారు.

ప్రశాంతంగా జీవించదలచిన భారతదేశం ఒక చెంప చైనా ముప్పుతోను మరొకవైపు పాకిస్తాన్ బెదరలతోను ఇట్లా జీవించలేక పోతున్నదన్నారు. భారత్ ఎలాంటి దురాక్రమణకుగాని సహించజాలదని ఆయన స్పష్టం చేశారు.

చైనా, భారత్‌పై దాడిచేసిన అదను చూచుకొని పాకిస్తాన్, భారత్‌ను బెదిరిస్తున్నదనీ, కాశ్మీర్‌ను గురించి రకరకాల కోర్కెలను భారత్‌చేత ఒప్పించజేయటానికి ప్రయత్నిస్తూ ఇలా రనభ చేస్తున్నదనీ శ్రీ నెహ్రూ చెప్పారు

కాశ్మీర్ విషయంలో కాశ్మీర్‌కోర్కె కేవలం నిరాధారమైనదన్నారు.

'సైనిక పటిమలకు పరిమాణం దృష్ట్యా భారత్ గొప్పదేశం కాకపోవచ్చు. కాని భారత్ యొక్క యిచ్ఛా శక్తి మాత్రం అమోఘమైనది' అన్నారు తన అభీష్టానికి వ్యతిరేకంగా భారత్, ఎలాంటి పరిష్కారానికి లొంగి పోనీ చేయదన్నారు.

చైనాగాని పాకిస్తాన్‌గాని మంచిగా ఉండి మనమంచి ఎంతైనా పొందవచ్చు. కాని బెదిరింపులమధ్యమాత్రం మనము ప్రతిఘటించి తీరుతాము' అని శ్రీ నెహ్రూ స్పష్టంచేశారు.

భారత్‌యొక్క శాంతియుత విధానాలను వ్యస్తావించి, భారత పాకిస్తాన్‌మధ్య ఎలాంటి సమస్యలు ఉన్నప్పటికీ, విరుద్ధ ఒడంబడికపై సంతకం చేయాలన్న భారత్‌సూచనను పాకిస్తాన్ నిరాకరించిందనీ యిటీవల సంప్రతి వుల్లో భారత్ తిరిగి అదేసూచన చేయగా పాకిస్తాన్ మళ్లీ తిరస్కరించిందనీ ప్రధాని చెప్పారు.

అలాంటి విరుద్ధ ప్రకటనమీద పాకిస్తాన్ సంపకంచేసినా చేయకపోయినా భారతదేశం మాత్రం పాకిస్తాన్‌మీద దాడిచేయదనీ అలాంటి ప్రకటనకు కట్టుబడి ఉండటానికి అంగీకరించిందనీ ఆయన విశదంచేశారు.

పాండిచేరి తదితర ఫ్రెంచివలసలు శాంతియుతంగా పరిష్కారంకాగా పోర్చుగీసువారు మాత్రం, తామింకా 16 వ శతాబ్దంలోనే జీవిస్తున్నట్లు వ్యవహరించారని శ్రీ నెహ్రూ చెప్పారు. భారతదేశంతో సంప్రదింపులుగాని చర్చలుగాని ప్రారంభించుటకి వారు నిరాకరించారన్నారు.

తన భూభాగంతో కొద్దిప్రాంతం విదేశాలలో ఉండటానికి స్వతంత్ర భారతదేశం ఏ విధంగా అంగీకరించగలదు? ఆశ్చర్యకరమైన పరిస్థితులలో దానివల్ల ప్రమాదకరమైన పరిణామాలు జరుగుతాయి" అన్నారు.

దేశంలోని విదేశీభాగాలను తొలగిస్తే తప్ప, భారత స్వాతంత్ర్యానికి సమగ్రత ఏర్పడదు. ఈ కారణంచేత భారతదేశం తప్పనిసరిగా బలం తీసుకొనవలసి వచ్చిందిగాని పర్యవసానంగా గోవా భారత భాగమైంది. అని ప్రధానమంత్రి వివరించారు.

పది పన్నెండు సంవత్సరాలు నిరీక్షించిన తరువాతనే భారతదేశం చర్య తీసుకున్నదన్నారు.

గోవా కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ పురుషోత్తం కాకోడ్కర్, గోవా డామన్, డయ్యూల వికార్ జనరల్ ఫ్రాన్సిస్కో ఏ. రెబెల్లోలు శ్రీ నెహ్రూకు స్వాగతం చెప్పారు.

గోమంతక్ మహిళాసహకారీ సంస్థకు ప్రారంభోత్సవం

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ యీ సాయంత్రం గోమంతక్ మహిళా సహకారీ సంస్థకు ప్రారంభోత్సవం జరిపారు శ్రీ నెహ్రూ కుమార్తె శ్రీమతి ఇందిరా గాంధీ గూడా యీ ఉత్సవానికి హాజరైనారు.

ఈ సంస్థ సభ్యులు తయారుచేసిన చేతి వస్తువుల ప్రదర్శనను ప్రధాని తిలకించారు.

గోవాసీంపానీ అరెస్టాన్ ఏర్పాటుజేసిన ఒక సంగీతకార్యక్రమానికి హాజరు కావటంతో శ్రీ నెహ్రూ మొదటిరోజు కార్యక్రమం ముగిసింది.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ రాకతోగోవా రాజధాని నగరమైన పాంజిమ్. అనందోత్సాహాలతో కోలాహలంగా రంగరించింది.

మధ్యాహ్నం తరువాత, దుకాణాలు, కాఫీ హోటళ్లు మూయబడ్డాయి.

ప్రధానమంత్రి సమావేశానికి హాజరయ్యే వారిని బస్సులజనూమలు ఉచితంగా తీసుకు వెళ్లారు.

లెఫ్టినెంట్ గవర్నర్ విందు

సాయంత్రం, గోవాలెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ టి. శివశంకర్, శ్రీమతి శివశంకర్‌లు, ప్రధానమంత్రి గౌరవార్థం రాజభవనమైన కాలోరాజ్ నివాసవద్ద విందుచేశారు.

కాలీపాకం అణు విద్యుత్కేంద్రం

పూర్తిగా భారతీయులే నిర్వహిస్తారని వెల్లడి

మద్రాసు, మే 22: చతుర్థ ప్రణాళికలో మద్రాసు సమీపంలోని కాల్‌పాకంలో నెలకొల్ప దలచిన అణు విద్యుత్కేంద్రానికి పనులు భారతీయులు చేస్తారని పూర్తిగా భారతీయులే దానిని నిర్వహిస్తారని ఇచట వెల్లడయ్యింది:

భారత సాంకేతికులే ఈ కేంద్రాన్ని నెలకొల్పాలనే కోర్కెను అణుశక్తి సంఘార్యక్షుడు, డా. జె. హెచ్. భాభా వెల్లడి చేసినట్టు తెలుస్తున్నది.

దీనిని చతుర్థ ప్రణాళికాకాలంలో నెలకొల్పనున్నప్పటికి రాష్ట్రీ ప్రభుత్వం వల్ల సేకరణకు త్వరలో పూనుకుంటుంది. భూసేకరణ ప్రయోగాలపై ప్రధానిక పనులను నిర్వహిస్తుంది.

ప్రధాని ఇంటిముందు స్వర్ణకారుల తిష్ట

న్యూఢిల్లీ, మే 22 ప్రధాన మంత్రి ఇంటిముందు నేడు గూడా స్వర్ణకారులు తిష్ట వేశారు. వీరు ఇక్కడ గుడారాలు, వంట పాత్రలు గూడా వేసుకున్నారు.

తమిళసంస్కృతి భారతీయ సంస్కృతిలో అంతర్భాగం

ఉపరాష్ట్రపతి ఉద్ఘాటన: మద్రాసు పౌరసన్మాన సభలో ప్రసంగం

మద్రాసు, మే 23

తమిళ సంస్కృతి ఉత్కృష్టమైనదే అయినా అది భారతీయ సంస్కృతిలో అంతర్భాగమనీ, ఈ విషయం విస్మరిస్తే దేశానికి అపకారం జరుగుతుందనీ ఉపరాష్ట్రపతి డా॥ జకీర్ హుస్సేన్ నిన్నసాయంత్రం ఇక్కడ తమకు జరిగిన పౌరసన్మానానికి కృతజ్ఞత వెల్లడిస్తూ హెచ్చరించారు.

సర్ గార్నర్‌తో దేశాయ్ మంతనాలు

లండన్, మే 22: భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎం జె. దేశాయ్ నేడు బ్రిటిష్ కామన్‌వెల్త్ శాఖ శాశ్వత కార్యదర్శి శ్రీ గార్నర్‌తో, ఇంకా ఇతర అధికారులతో మంతనాలు జరిపారు.

వీరు ఏ యే సమస్యలనుగూర్చి మాట్లాడింది తెలియదుగాని, భారత్‌కు అయుధ సహాయాన్నిగూర్చి అయివుంటుందని పరిశీలకులు భావిస్తున్నారు.

అమెరికానుంచి ఇక్కడికి వస్తున్న వార్తలనుబట్టి భారతదేశం వచ్చే మూడేళ్ళలోను 3500 లక్షల పౌండ్ల (స్టెర్లింగు) సహాయం కావాలని కోరుతున్నట్లు తెలుస్తున్నది.

మాస్కో, మే 22: సోవియట్ ఉపప్రధాని శ్రీ అనాస్టాస్ మికోయాన్ ఇన్‌ఫ్లూయెంజాతో బాధపడుతున్నారని, ఆయన్ను ఆసుపత్రిలో చేర్చారని తెలియవస్తున్నది.

భారత్‌పై అయూబ్ ఖాన్ కొత్త 'దండయాత్ర'

పాత ఆరోపణల పునశ్చరణ: బ్రిటిష్ లేబర్‌పార్టీ ప్రతినిధులతో గోష్ఠి

రావల్పిండి, మే 22: భారతీయ నాయకులు హైందవ విస్తరణవాదులనీ, "సామ్రాజ్యవాదం తలకెక్కిన అంధులనీ తాము పదేపదే చేసిన ఆరోపణలను పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ అయూబ్ ఖాన్ నేడు పునశ్చరణ చేశారు.

శ్రీ జాన్ స్ట్రాచీ నాయకత్వాన ఇక్కడకు వచ్చిన బ్రిటిష్ లేబర్‌పార్టీ పార్లమెంటరీ ప్రతినిధివర్గంతో మాట్లాడుతూ అధ్యక్షుడు అయూబ్ భారతీయ నాయకులమీద మళ్ళీ తమ అక్కసును వెళ్ళక్కారు.

"భారతీయ సామ్రాజ్యం అంతిమ సరిహద్దులు ప్రస్తుత సరిహద్దులకు అవల ఉండగలవనీ" ఈ నాయకులు విశ్వసిస్తున్నారని ఆయన ఆరోపించారు." ఇప్పుడస్తాన్ నుంచి బండోనీ సూపరకు భారతీయ సాంస్కృతిక చిహ్నాలుకల ప్రతిదేశం, భారతీయ సామ్రాజ్యంలో అంతర్భాగమనీ, అందువల్ల అదేశాలు కూడా భారత రాజకీయ సామ్రాజ్యంలో చేరిపోవాలనీ వీరు అనుకుంటున్నట్లుగా కనిపిస్తోంది." అని కూడా ఆయన నోరు పారేసుకున్నారు.

ఇరుగు పొరుగు పెద్ద రాజ్యాలలో శాంతి, స్థిరపాలు పెంపొందించ జేసుకోవ అన్న సదుద్దేశ్యంతో ఏళ్లబరబడిన చేసిన కృషి ఫలితంగా పాకిస్తాన్ ఈ కోరోనత్వాన్ని అవగాహనచేసుకోగలిగినదని శ్రీ అయూబ్ బ్రిటిష్ లేబర్‌పార్టీ ప్రతినిధివర్గానికి తెల్పారు.

"ఈ సామ్రాజ్యవాదం తలకెక్కి భారతీయ నాయకులు కాశ్మీర్ వ్యవహారంలో తమ తప్పెమిటో తెలుసుకోలేకుండా ఉన్నారు. పాకిస్తాన్ మైత్రివల్ల కలిగే ప్రయోజనాన్ని ఊహించలేక పోతున్నారు."

గతంలో భారతదేశం ప్రవర్తనను బట్టి "అది విస్తరణ కాంక్షక దేశమని" అందరికీ తెలిసిపోయిందని కూడా ఆయన ఆరోపించారు.

"ఈ పరిస్థితులలో పాశ్చాత్యదేశాల మాట నమ్మి భారతదేశం బలం, తనదేశం బలహీనమని తెలిసినగల పాకిస్తానీ ఎవడైనా ఎట్లా అనుకోగలుగుతాడు?" అని అధ్యక్షుడు అయూబ్ బ్రిటిష్ పార్లమెంటు సభ్యులను ప్రశ్నించినట్లు అధికార ప్రకటన తెలుపుతోంది.

పాశ్చాత్య రాజ్యాలు భారతదేశానికి చేస్తున్న సైనికసహాయం వల్ల తమదేశం నష్టపరిచిన శ్రీ అయూబ్ వివరించారని కూడా ఈ ప్రకటన పేర్కొన్నది.

పాక్ ముస్లింలీగ్ తీర్మానం

ఢాకా, మే 22: కాశ్మీర్ వివాదంలో మధ్యవర్తిత్వం అంటూ నెలువిడిన సూచన, "భారతదేశానికి పాశ్చాత్యదేశాలు పెద్ద పెట్టున చేస్తున్న సైనిక సహాయాన్ని కప్పిపుచ్చడానికి మన్మిన పరలోక వల" అని పాకిస్తాన్ ముస్లింలీగ్ (కౌన్సిల్) కార్యవర్గం నేడు ఒక తీర్మానంలో పేర్కొన్నది.

కార్యవర్గం రెండు రోజులపాటు ఇక్కడ సమావేశమై, జనవాక్య సేకరణ ద్వారా కాశ్మీర్ సమస్య సమితి పరిష్కరించలేకపోతే, "ఇతర మార్గాలను పద్ధతులను అనుసరించవలసిందే"ని పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరింది.

సమావేశానికి శ్రీ ఖ్వాజా సజీముద్దీన్ అధ్యక్షత వహించారు.

కాకినాడ రేవు అభివృద్ధికి ప్రభుత్వం శ్రద్ధవహిస్తుంది

మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ హామీ: చరిత్రలో చీరాల పాత్రపై ప్రశంస

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, మే 23: కాకినాడ రేవును అభివృద్ధి పరచేందుకు ప్రభుత్వము శ్రద్ధవహిస్తుందని ఆంధ్రప్రదేశ్ రహదార్ల మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ హామీ యిచ్చారు.

ఇక్కడ 'పాల్ట్రీక్ బ్రిడ్జి'కి ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా, మున్సిపల్ చైర్మన్ శ్రీ సుంకర అప్పారావు అధ్యక్షతన గత సాయంత్రం జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ మంత్రి శ్రీ మీర్‌అహ్మద్ అలీఖాన్ ఇలా అన్నారు:

"స్వాతంత్ర్య పోరాటకాలంలో జరిగిన సమ్మె రాకరణోద్యమంలో ఆంధ్రప్రదేశ్‌లో చీరాల ప్రదర్శించినపాత్ర గుజరాత్‌లోని బర్దోలికి ఏమాత్రం తీసిపోదు. దురదృష్టవశాత్తు మన చరిత్రలో పొందతగినంత గుర్తింపు చీరాలకు లభించడములేదు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి పరిపాలన విషయంలో ధైర్యంగా నిర్ణయాలుచేయడం ప్రశంసనీయము. ఆయన నాయకత్వాన ఆంధ్ర ప్రగతిమున్నుముందు వా విశ్వాసము.

పూర్వంనలెనే, రాష్ట్రాభివృద్ధి కార్యక్రమాలపాలనిటిలో కాకినాడ ప్రముఖపాత్రను నిర్వహిస్తుందని ఆశిస్తాను. అన్ని ఉద్యమాలకు ఆంధ్రప్రదేశ్ అగ్రగామి. మన బహుళ సాంస్కృతిక ధోరణులు, అసమాన దేశభక్తి భావం మనకు గర్వకారణాలు."

మంత్రిగారి ఉరుదు ప్రసంగాన్ని శాసనసభ్యుడు శ్రీ ఇస్మాయిల్ (పిఠాపురంకోట)తెలుగులో అనువదించారు.

పాల్ట్రీక్ వంతెన నిర్మాణానికి అయిన ఖర్చులో 27 శాతము కాకినాడ పురపాలక సంఘం భరించింది. అంతకుముందు 'వయోర్ ఇంజనీరింగ్ సిండికేట్'కు చెందిన శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం, శ్రీ వి. డి. ప్రసాదరావుగార్లు మంత్రికి స్వాగతంచెప్పారు.

ఆంధ్రప్రదేశ్ హైవేస్ ప్రధాన ఇంజనీరు శ్రీ హెచ్. ఆర్. కాయోతీరావు స్వాగత ప్రసంగాన్ని సమర్పిస్తూ, వంతెన నిర్మాణములో పతిదశలోను హైవేస్ శాఖవారు, కంట్రాక్టర్లు పూహించని సమస్యలకు ఎలా ఎదుర్కొనవలసి వచ్చింది వివరించారు: వంతెనను శీఘ్రంగా నిర్మించినందుకు వయోవీర్ ఇంజనీరింగ్ సిండికేట్ వారిని అభినందించారు.

కాకినాడ, బందరు రేవుల అభివృద్ధికి సత్వర చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ, శ్రీ దంటు భాస్కరరావు మంత్రిగారికి వినతి పత్రాన్ని సమర్పించారు.

జిల్లా కాపునాయకులు, జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి, కలెక్టరు శ్రీ రామ్ కె, వేపా, తదితర పట్టణ ప్రముఖులు ఈ సభకు హాజరయ్యారు. సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ రామమోహనరావు వందన సమర్పణ చేశారు.

చైనా పాకిస్తాన్ సరిహద్దు సంధి

అమలుపట్ల భుట్టో సంతృప్తి

కరాచీ, మే 22: చైనా పాకిస్తాన్ సరిహద్దు సంధి అమలు విషయంలో తాము ఫిర్యాదుచేసు తగిన అంశం ఏమీ కన్పించడం లేదని పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ఈసంధి ప్రకారం చైనా పాకిస్తాన్‌కు వదిలిపెట్టిన భూములనుగూర్చి సర్వే జరుగుతోందని, మంచు కరిగిపోగానే వాటిని పాకిస్తాన్‌కు అప్పగించివేస్తానని చైనా హామీ ఇచ్చిందని ఆయన అన్నారు.

ప్రభాత్ (మద్రాసు) లో
నేడు 24-5-63 మొదలు
గొప్ప ప్రదర్శనము
సావిత్రి, జగ్గయ్య & రేలంగి నటించిన
కుంకుమ రేఖ

లాభదాయకమైన లఘుపరిశ్రమ ప్రారంభించండి
"అధునాతన కుటీర పరిశ్రమలు" (తెలుగు) పుస్తకంలో లాభదాయకమైన వివిధ పరిశ్రమలు వున్నాయి. ఈ పరిశ్రమలలో వున్నవారు చక్కటి లాభాలను ఆర్జిస్తున్నారు. ప్రతి పరిశ్రమనుగూర్చి సంక్షిప్తమైన వివరాలు, ముడి పదార్థాలు లభించే చోట్లు, ముడిపదార్థాల పద్ధతిన యంత్రాల కొనుగోలుకు ప్రభుత్వం యిచ్చే సహాయం - యిందులో వున్నాయి. లఘు పరిశ్రమలు ప్రారంభింప దలచుకున్న వ్యక్తుల సమస్యలకు తగిన పరిష్కార మార్గాలు యిందులో వున్నాయి. పుటలు 878, సుమారు 300 బొమ్మలు, ధర రూ. 13. తపాలా రుసుము రూ. 1-61. Phone: 429835.
COTTAGE INDUSTRY, (N-60) P.B.1262, Jamuna Road, Delhi-6.

నీరు - గ్యాస్ - ఆవిరి
కొరకుస్టీల్ గొట్టాలు
లేక
అల్కాలీన్ గొట్టాలు
రెడీ స్టాకునుండి
మీకు
మరెచ్చటా లభింపగలదు?
ఇతర స్థలములలో లభింపవచ్చు — కాని నిశ్చయముగా
మీకు లభించగలదు > ట్యూబ్స్ అండ్ మాలియబిల్స్ లి॥
ఖచ్చితమైన సర్వీసు మరియు సరసమైన ధరలు
ట్యూబ్స్ అండ్ మాలియబిల్స్ లి॥
(పూర్వము మద్రాసు సర్కిల్ పైప్ డీలర్స్ అసోసియేషన్ లిమిటెడ్)
హెడ్ ఆఫీసు: 6, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1.
ఫోన్: 23901 (3 లైన్లు) రకం: GALVANIZE
బ్రాంచీలు & డిపోలు: బెంగుళూరు - కొచ్చిన్ - కోయంబత్తూరు
మంగళూరు - సికిందరాబాదు - విజయవాడ.

టోకియో ప్రాంతంలో వడగళ్ళ తుపాను

టోక్యో, మే 22: టోకియో ప్రాంతానికి సంబంధించిన సైతామ, గుమ్మ ఆదేశాల్లో వడగళ్ళతోకూడిన తుపాన గాలివల్ల 8 మంది చనిపోయారు. 100 మంది క్షతగాత్రులైనారు. ఎన్నో కార్లు, వంటలు నాశనమైనాయి.

బిన్నీవారి
కేస్‌మెంట్ బట్ట B. 5586
స్కూలు యూనిఫారమ్‌లకు ఉత్కృష్టము
దిట్టమైనప్పటికి మెత్తని ఈ బట్ట స్కూలు యూనిఫారమ్‌లు, ట్యూనిక్‌లు, స్కర్టులు మరియు పాంట్లుకు పెరుగుతూన్న అవసరాలను తీర్చడానికి ప్రత్యేకముగా డిజైను కావింపబడినది.
ది బెంగుళూరు వూలెన్, కాటన్ & (సిల్క్ మిల్స్ కంపెని లిమిటెడ్, అగ్రహారం రోడ్డు, బెంగుళూరు 23. బిన్నీ & కంపెని (మద్రాసు) లిమిటెడ్ పంపిణీదారులు
WT-BM-CC-2133

ప్రామాణికమైన విత్తనాల ఉత్పత్తి

త్వరలోనే శాసనం: కేంద్రమంత్రి సింగ్ వెల్లడి

దోహద్, మే 22: దేశం అంతటా ప్రామాణికమైన విత్తులు ఉత్పత్తి అమ్మేందుకు వీలుగా కేంద్రప్రభుత్వం త్వరలో ఒక శాసనంచేయాలని అలోచిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రి డా॥ రాంసుభాగ్‌సింగ్ నేడు ఇచ్చట వెల్లడిచేశారు.

అఖిలభారత జొన్న ఉత్పత్తిదారుల మహాసభను ప్రారంభిస్తూ డా॥ సింగ్ ఇంకా ఇట్లా చెప్పారు: "దేశంలో విత్తుల వాణ్యాన్ని ఎంచే పరీక్షా మందిరాలు చాలా వెలకొలబడినాయి. 1964 పూర్తి అయ్యేనాటికి దేశంలో ప్రతి ఒక్కరాష్ట్రంలోను ఇట్టి ఒక పరీక్షామందిరం నెలకొల్పబడగల అవకాశం వుంది."

గంటల పంచాంగం

శ్రీ శోభకృన్నామ సం॥ జ్యేష్ఠ
శుద్ధ పాడ్యమి
1963 సం॥ మే 24 శుక్రవారం
శు॥ పాడ్యమి ఉ. 6-3 విదియ
తె 2-59 రోహిణి ప. 10 8 వర్జ్యం
ప. 3-13 ల 4-41 కు.
శు॥ తదియ మే 25 శనివారం
శ॥ తదియ రా. 12-29; మృగశిర
ఉ. 7-59 వర్జ్యం ప. 3-50 ల
5-20 కు.

ఆంధ్రపత్రిక

ఓరులేయవి యొనరించిన
వరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మవథముల కెల్లన్.
(నుపోభారతము)

శ్రీ శోభకృన్నామ సం॥ జ్యేష్ఠ
శుద్ధ పాడ్యమి
శుక్రవారం

ఇరాన్ భారత్ మైత్రి

ఆఫ్గనిస్తాన్ ఇరాన్ లలో రాష్ట్రపతి పర్యటన జయప్రదంగా ముగిసింది. ఆ దేశాల ప్రజల ఆదరాభిమానాలు తమ ఇట్ల, భారతదేశంపట్ల ఎంత గాఢంగా వున్నాయో తెలుసుకొని వారు తిరిగి స్వదేశానికి చేరుకున్నారు. ఆఫ్గనిస్తాన్ కూడా మనలాంటి తటస్థ రాజ్యమే గనుక ఆ దేశంలో రాష్ట్రపతి పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యం వున్నమాట వాస్తవం; ఇరాన్‌లో జరిపిన ఆరురోజుల పర్యటన కూడా అలాంటిదే.

అయితే ఇరాన్ ఆఫ్గనిస్తాన్ లాగా తటస్థ దేశం కాదు; మధ్యప్రాచ్య రక్షణ మండలంలో (సెంటో) చేరివున్న దేశం. అంతేగాక ఇరాన్ మన దేశంమాదిరిగా పబ్లిక్ కాదు; రాజరిక పాలనలోవున్న రాజ్యం. ఇట్లా ఈ రెండు దేశాల మధ్య ప్రధానమైన అంతరాలు కొన్ని వున్నా ఆ దేశం భారతదేశంపట్ల సన్నిహితమైన స్నేహంతో గౌరవభావంతో, ఆదరాభిమానాలతో వ్యవహరించడానికి అనాదిసిద్ధమైన ముఖ్యకారణాలు కొన్నివున్నాయి.

ఇరాన్‌కు భారతదేశానికి వున్న సంబంధ బాంధవ్యాలు ఇప్పటివి కావు; వేదకాలం నుంచీ వున్నట్టివి. ఇక్కడ మన వేదాలలో అగ్న్యారాధనను విధించడం వుంది. పర్షియన్‌లు (అనగా ఇరానీలు) అనాదిలో అగ్నిఆరాధకులు; జెంద్ అవెస్తా వారి మతగ్రంథం; వేదాలకు ఈ జెంద్ అవెస్తాకు దగ్గరసంబంధం వున్నదంటారు. ఇట్లా అతి చిరకాలమైన సంబంధం తరువాత తరువాత సాంస్కృతిక సంబంధాలవల్ల, రాజకీయ సంబంధాలవల్ల పెరుగుతూ వచ్చింది. ఇరాన్ మేధావులమీద భారతదేశ ప్రభావం, భారతదేశమేధావులమీద ఇరాన్ ప్రభావం ఎక్కువగా వుంటూనవ్వాయి. ఇరానీల సూఫీతత్వంపై ఉపనిషత్తుల ప్రభావం అధికంగా వున్నదని అంటారు. ఇట్లా తాత్విక రంగంలో నేగాక కవితారంగంలో, శాస్త్రీయరంగంలో ఈ రెండు దేశాలు ఒకదానిమీద ఒకటి పరస్పర ప్రభావాలు ప్రసరింపచేసుకుంటూ అతి ప్రాచీన కాలంనుంచి వున్న స్నేహసంబంధాన్ని సంరక్షించుకుంటూ వస్తున్నాయి.

అందువల్లనే భారత రాష్ట్రపతి పర్యటన సందర్భంలో ఇరానీలు భారతదేశంపట్ల అంతటి మహోన్నతమైన గౌరవభావాన్ని ప్రదర్శించడం జరిగింది. దీనివల్ల ఒకటి తేలుతున్నది. ఇద్దరు వ్యక్తులమధ్య గాని రెండుదేశాల మధ్యగాని స్నేహం, పరస్పర గౌరవం వ్యవహారసరళిలో ఏర్పడిన సైనిక కూటాలు, మతములు, వేరువేరు రాజ్యాంగ వ్యవస్థలు మొదలైన ప్రతిబంధకాల వల్ల పరిమితంకావు. మరి ఇరాన్ రాజరిక ప్రభుత్వంకూడా అన్ని రాజరికాల ప్రభుత్వాల వంటిది కాదు. ఇరాన్ రాజు తన స్వంతభూములను రైతులకు పంచిఇచ్చిన ఇస్తున్న సంస్కారి. ప్రజాస్వామ్యవాది; గత ఏడాది జరిపిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమమే ఇందుకు ఒక నిదర్శనం. ఆయన ప్రభుత్వతంత్రాన మధ్యప్రాచ్య ప్రభుత్వాలమాదిరిగాక సుస్థిరమై నిలుస్తున్నది. అట్లాగే మన దేశంపట్ల ఇరాన్ చూపుతున్న సౌహార్దంకూడా విలక్షణమైనదే. ఇప్పుడు రాష్ట్రపతి పర్యటనవల్ల ఈ స్నేహానుబంధం మరింత బలీయం కాగలదనడంలో సందేహంలేదు.

సచివాలయానికి లోకనాథన్ మార్పు

కార్పొరేషన్ వ్యతిరేకత

హైదరాబాదు, మే 23: ప్రస్తుతంహైదరాబాద్ కార్పొరేషన్ కమిషనర్‌గా వున్న లోకనాథన్‌ను సచివాలయానికి మార్చవద్దని, కమిషనర్ పదవిలోనే ఆయన్ను వుంచవలసిందిగా కోరుతూ హైదరాబాద్ కార్పొరేషన్ స్థాయీ సంఘం తీర్మానించింది.

కార్పొరేషన్‌కు శ్రీ లోకనాథన్ చేసిన సేవ అమేయమైనదనీ, ఆయన ఆవసరం కార్పొరేషన్‌కు ఇంకా తీరలేదని ఈతీర్మానంలో విశదం చేయబడింది.

శ్రీ లోకనాథన్‌నుకార్పొరేషన్ నుంచి మార్చవద్దని కోరడానికిక ప్రతిపక్ష వర్గానికి ముఖ్యమంత్రి,స్థానికస్వపరిపాలనామంత్రులు వద్దకు దాకికూడా స్థాయీ సంఘంవారు నిశ్చయించారట.

శ్రీ లోకనాథన్ ఇప్పుడు సెలవులోవున్నారు. తిరుపతికి బయలుదేరి వెళ్లారు.

రోషన్ ఖానం అపహరణం కేసు

మేజస్ట్రేటు విచారణపూర్తి: తర్వాత ఉత్తర్వులు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 23: రోషన్‌ఖానం అపహరణ కేసులో మూడవసిటీ మేజస్ట్రేటు విచారణకు పూర్తిచేసి, తర్వాత ఉత్తర్వు విస్తామన్నారు.

నిన్న జరిగిన ఈకేసు విచారణను తిలకించడానికి ఎంతోమంది జనం వచ్చారు. గట్టి పోలీసుబందోబస్తు చేయబడింది. నేరస్తులు 5 గురు కోర్టుకు హాజరైనారు.

రాజకోటలో కాంగ్రెసుకు స్వతంత్రపార్టీకి పోటి

ఇండిపెండెంటు అభ్యర్థి ఉపసంహారం

రాజకోట, మే 23: రాజకోట నియోజకవర్గంలో ఇప్పుడు కాంగ్రెస్ స్వతంత్రపార్టీ అభ్యర్థులకు ముఖాముఖిగా పోటీ కొనసాగుతుంది. ఇక్కడ పోటీచేస్తున్న మూడవఅభ్యర్థి శ్రీ భాలోది తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు.

తన్ను బలపరిచేవారు తమ ఇష్టంవచ్చిన అభ్యర్థిగా ఓటు చేయగల్గేందుకు వీలుగా తాను ఈ పోటీనుంచి తప్పుకున్నట్లు ఆయన ఒక ప్రకటన చేశారు.

ఈ నియోజకవర్గంలో మే 26న పోలింగు జరుగుతుంది.

శ్రీ అక్కినేని నాగేశ్వరరావుకు అమెరికా ఆహ్వానం

మద్రాసు, మే 23: సినీనటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారిని 60 రోజులు అమెరికాలో పర్యటించడానికి అమెరికా ప్రభుత్వం ఆహ్వానించింది.

1964 మార్చిలోగా ఈపర్యటన జరగాలని కోరుతూ భారతదేశంలోని అమెరికా రాయబారి శ్రీ గాల్‌బ్రెత్ ప్రాసినట్లేఖను మద్రాసులోని సమాచారశాఖ డైరెక్టరు శ్రీ రిన్జో పెజీన్ నేటి ఉదయం స్వయంగా శ్రీ నాగేశ్వరరావుగారికి అందజేశారు. ఈ ఆహ్వానానికి శ్రీ నాగేశ్వరరావు అంగీకారం తెలిపారు.

పాలెం, మే 23: ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ నేడు ఇక్కడికి సమీపంలో ప్రవహిస్తున్న యందోవీరబిమీద వంతెనకు శంకుస్థాపనచేశారు. ఈ వంతెన నిర్మాణానికి కోటి రూపాయలు ఖర్చు అంచనావేస్తున్నారు.

జంటనగరాలలో నిరుద్యోగ నివారణ

రాష్ట్రప్రభుత్వంచే రు 10 లక్షలు మంజూరు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 23: విశాల హైదరాబాదు జంటనగరాలలో నిరుద్యోగపరిస్థితిని తొలగించటానికి ఆంధ్ర సర్కారు ప్రభుత్వం 1963-64 సంవత్సరానికి రు 10 లక్షలను కేటాయించింది. గత మూడేళ్లలో యిచ్చిన విధంగానే ఈ డబ్బును లఘుపరిశ్రమలు, కుటీరపరిశ్రమలు, చేతివనులు, పారిశ్రామిక సహకారసంఘాలు గుర్తింపబడిన తదితరసంస్థలకు ఋణంగా ఇవ్వటానికి ఉపయోగిస్తారు. వీటిలో ప్రస్తుతసంస్థలు మాత్రమేగాక నెల కొల్పదలచినవి కూడా ఉన్నాయి.

నిరుద్యోగ సంక్షేమకృషిని సాగించే పైపారిశ్రామికసంస్థలకుగాను నహాయాన్ని అర్థించేవారు ఈ క్రింది నియమాలను పాటించాలని నిన్న రాత్రి ప్రభుత్వ ప్రకటన వెల్లడి చేసింది.

అవి (1) దరఖాస్తుదారు సెక్యూరిటీపై రు 1000వరకు ఋణమిస్తారు (?) ఇద్దరు వ్యక్తులైతే ఉభయుల సెక్యూరిటీలపై రు 1000, రు 5000 మధ్యయిస్తారు. వారు భాయపు ప్రభుత్వోద్యోగులు లేదా ఆస్తివరులు అయివుండాలి (3) దరఖాస్తుదారుని స్థిరాస్తి సెక్యూరిటీపై రు 5000 నుండి రు 25;000 వరకు ఇస్తారు.

ఈ ఋణాలను తెచ్చుకోదలచిన వారు దరఖాస్తువ్రాసికి తదితర వివరాలు పరిశ్రమలు, వాణిజ్యడైరెక్టర్, చిరాగ్-ఆలీపీఠి, హైదరాబాదుకు వ్రాయాలి.

అత్యవసర పరిస్థితి ఉత్పత్తి సంఘాలు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, మే 22: అత్యవసర పరిస్థితి దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో అత్యవసర పరిస్థితి ఉత్పత్తి సంఘాలను నెలకొల్పింది. ఆయుధోత్పత్తికి సంబంధించిన పారిశ్రామిక సంస్థలకు సైతం ఇటువంటి సంఘాలను ఏర్పాటు చేయవలసి యున్నది. వీటిలో యజమానులు, కార్మికుల ప్రతినిధులు ఉంటారు.

గుజరాత్ గవర్నరు

గుజరాత్ గవర్నర్, శ్రీ మెహ్దీ నవాజ్ జంగ్ మే 26 వ తేదీన బొంబాయినుండి హైదరాబాదుకు చేరుకుంటారు. తిరిగి జూన్ 1 వ తేదీన వారు బొంబాయి వెళ్తారు.

శ్రీ భూపరహన్

హైదరాబాదు, మే 22: మద్రాసు రాష్ట్ర సమాచారమంత్రి, శ్రీ జి. భూపరహన్ మే 26 వ తేదీన మద్రాసునుండి హైదరాబాదు చేరుకుంటారు. వారు లేక్‌వ్యూఅతిథి భవనంలో విడిదిచేస్తారు.

దాస్యవిముక్తికిస్వచ్ఛంద సేవకుల పోరాటం

ఆడిస్ అబాబా సభకు ముసాయిదా తీర్మానం

ఆడిస్ అబాబా, మే 20: ఆఫ్రికా వలస రాజ్యాల దాస్యవిముక్తికి స్వచ్ఛంద సేవకుల పోరాటం సాగించాలని కోరుతున్న ముసాయిదా తీర్మానాన్ని ఆఫ్రికా విదేశాంగ మంత్రుల సభలకు దాస్యవిముక్తి సంఘం నేడిచటు ఆమోదించింది. తీర్మానం సైనిక, పౌర స్వచ్ఛంద సేవకుల నిర్దారిని ఉద్దేశిస్తున్నది.

దక్షిణ రొడీషియా విషయంలో వేరొక చోట జాతీయ ప్రభుత్వం ఏర్పాటైతే దానికి ఆఫ్రికా ప్రభుత్వాల సహాయం ఉంటుందని మరొక తీర్మానం పెట్టడినది. పరారీలో ఉన్న దక్షిణ రొడీషియా జాతీయవాదుకుడు, శ్రీ జాషువా నొకొమో త్వరలో టాంగన్యికాలో జాతీయ ప్రభుత్వం నెలకొల్పనున్నారని అనుకుంటున్నారు వర్ణవివక్షణను పాటించే ప్రభుత్వంతో ఆఫ్రికన్ రాజ్యాలు దౌత్య సంబంధాలను తెంచుకోవాలని కూడా తీర్మానం కోరింది.

ఈ తీర్మానాన్ని ఘనా లేవదీసింది. సభ్యులదినిని నిక్కగీవంగా ఆమోదించింది

ఆఫ్రికను అణ్వస్త్ర రహితమండలంగా ప్రకటించవలసిందిగా ఆఫ్రికాజ్యాలను కోరుతూ దాస్యవిముక్తి సంఘం మరొక తీర్మానాన్ని చేసింది.

టెహాన్ భుట్టో ప్రయాణం

జకార్తా, మే 22 (అసోసియేటెడ్ ప్రెస్): దౌత్య సంబంధాలు ఏర్పాటును గూర్చిన మంతనాలుగాను పాక్ విదేశాంగమంత్రి శ్రీ భుట్టో నేడు టెహాన్‌కు బయలుదేరి వెళ్లారు. ఈ మంతనాలలో శ్రీ భుట్టోకు సంబంధాలుగా పాక్ విదేశాంగశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ సమర్కంత్, మరికొందరు సీనియర్ ఉద్యోగులు పాల్గొంటారు.

1961 లో టాగూర్ గ్రంథాల తర్జుమా

బొంబాయి, మే 22: 1961 లో విశ్వకవి టాగూర్ గ్రంథాలు 101 భాషలలోనికి తర్జుమా అయినట్లు ప్రపంచంలో బైబిలు, లెనిన్, టాల్‌స్టాయ్ గ్రంథాలు తప్ప మరి యెవ్వరి గ్రంథాలు ఇని భాషలలోనికి తర్జుమా కానట్లు సమితి సాంస్కృతిక సంస్థ నిర్ణయం చేసిన "ఇండెక్సు"ను బట్టి తెలియవస్తున్నది.

బియ్యంఎగుమతిపట్ల రైల్వేవారి అశ్రద్ధ: రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్యం

శ్రీ పిడుగు రామలింగయ్య

బందరు పట్టణము కృష్ణాజిల్లాకు కేంద్ర మేగాక, వ్యవసాయరంగంలో బందరు, దాని పరిసర గ్రామాల్లోవున్న 72 మిల్లులు మైసూరు తదితర రాష్ట్రాలకు బియ్యాన్ని ఎగుమతిచేస్తూ, పెద్ద ఎత్తున జరిపే వ్యాపారం, నేడు ప్రభుత్వం, రైల్వేశాఖ వాగనులు సప్లయి చేయక పోవుటవల్ల, ఇతర మార్గాల ద్వారా బియ్యం రవాణా జరిపి, అనేక వ్యయ ప్రయాసలకు లోనవుతున్నారు. ఇక్కడినుండి ఈ ఎగుమతులు రైలు ద్వారా జరిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నదో తెలియటంలేదు.

బందరు ఇంతకుముందు మీటరు గేజులో ఉన్నప్పుడు పశ్చిమ తీరములోని గోవా, బెంగుళూరుకు, బొంబాయి బండ్లకు గుంటకల్‌లో కూడలిగాను ఎంతో పీలుగా రైళ్లు వెళ్లేవి. ఇప్పుడు ఈ లైను బ్రాడ్‌గేజి చేసినప్పుడు దక్షిణమున మద్రాసు, ఉత్తరాన కలకత్తా, రాష్ట్ర రాజధాని హైదరాబాదుకు ఇక్కడి నుండి ప్రత్యేక క్యారేజులు వేస్తారని ఆశించిన ఆశలు నిరాశలవుటయేగాక, బందర్ నుండి పెద్ద ఎత్తున ఎగుమతి అయ్యే బియ్యం ఎగుమతులు తగ్గిపోయి, ఈ వ్యాపారముపై ఆధారపడినవారనేక కష్ట నష్టాలకు గురి కాబడుతున్నారు.

దీనిని పరిశీలించేముందు ఇక్కడి రైల్వే స్టేషను ప్రాంత పరిస్థితిని గురించి వివరించటం అవసరం. ఇది సారవంతమైన కృష్ణా డెల్టా ప్రాంతం. సస్య శ్యామలమైన ఈ భూమి దక్షిణ దేశమునకు పచ్చిబియ్యం సప్లయి చేయు ప్రాంతం. ఎగుమతిచేసే సామర్థ్యం కలిగిన 72 మిల్లులుకు ఈ స్టేషనుతో సంబంధంవుంది. ఈ మిల్లులవారు మాసానికి 600 వాగనుల బియ్యం తయారు చేయగలరు. వీటిలో 10 మిల్లులు 150 వాగనులకు పరిపోవు. ఉప్పుడు బియ్యం తయారు చేస్తాయి. మిగిలిన 450 వాగనులలో 400 వాగనులు ఎగుమతికి మిగులుతాయి. ఈ 550 వాగనులలో కొంతభాగం లారీల ద్వారా గుంటూరుజిల్లాలోని చిల్లర వర్తకులు కొంటారు.

ప్రతి మిల్లు కూడా లక్షల పెట్టుబడితో నడుపబడుతున్నది. ఒక్కొక్క మిల్లులో భాగస్వాములు, సిబ్బంది, దీనిపై ఆధారపడేవారు 50 నుండి 100 వరకు ఉన్నారు. రాష్ట్రంలో ఈ వ్యాపారం ఒక చిన్న తరహా పరిశ్రమగా ఉండినందున ప్రభుత్వసహాయం ఇవ్వలవటంలో అతిశయోక్తిలేదు.

భారతదేశములో 60 శాతం ప్రజలకు ముఖ్యాహారం బియ్యం. దీని రవాణా ఎంత చౌకగా జరిగితే ప్రజలకు అంత మంచిది. కనుక తక్కువ ఖర్చులతో ఆ యా రాష్ట్రములకు ఎగుమతి చేయటానికి రైళ్లలో ఒక్కటే సరైన మార్గం. ఈ విషయం అందరూ అంగీకరించినా, బియ్యం రవాణా చేయుంచే విషయములో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన శ్రద్ధ మాత్రం చూపటంలేదు.

రవాణా విషయం పరిశీలిస్తే, రవాణా సరిగాలేక వ్యాగను (ఒక వాగనుకు 320 బస్తాలు) బియ్యం రవాణా చేసేందుకు ఒక్కొక్క వాగనుకు 30 మంది (కుట్టేవారు, లోడింగు కూలీలు, బండ్లమీద తోలేవారు, రైల్వే బ్రోకర్లు, రైల్వేలోడింగ్ కూలీలు) తమ జీవనాధారానికి బాధ పడుతున్నారు.

ఏటన్నింటికి బస్తా 1 కి రు. 0—30 న. పై. ఖర్చు అవుతుంది. ఈ మొత్తం పై తెల్పిన వారిని పోషించుతున్నది. 10 వాగనులు సప్లై లేకపోవుటవల్ల సుమారు 225 మంది సంపాదన రు. 1000 లు పోతున్నది. 10 వాగనులు ఎగుమతి చేయుటకు ప్రతి మిల్లు బియ్యం పనిచేసి నెలకు 15 వాగన్లనుండి 20 వాగన్లవరకు బియ్యాన్ని తయారు చేయగలిగినా, ఎగుమతులకు సరైన అవకాశం లేనందువ మిల్లులు పూర్తి కాలము పని చేయుకపోవటంవల్ల, పనివారు కూడా పూర్తి పనిలేక బాధలకు లోనవుతున్నారు.

తయారైన బియ్యం ఎక్కువకాలం నిల్వ ఉంటే పురుగుపట్టి పాడవుతుంది. వర్షాకాలములో వచ్చే తేమకు గడ్డకట్టి సంచితోనవో చెడిపోతవి. బియ్యం తయారైన తరువాత నిలువఉంటే వాగను సరుకు రు. 13 వేలుకు రు. 130 లు వడ్డీ నష్టము నకు లోనవుతుంటారు వర్తకులు.

ఇక వాగనుల సప్లయి బ్రాడ్‌గేజిగా లైను మార్చేముందు "ఈ ప్రాంతంలో తయారైన 3 లక్షల టన్నుల బియ్యం సకాలములో రవాణా కావడంలేదు. అధిక భారమునే లక్ష టన్నుల రవాణా చేయుటకు వాగనులు సమర్థములగలేవు. గేజి మార్పువలన ఈ సమస్య వేగంగా జరిపేందుకు వీలగుతుందని" అని ప్రభుత్వం వత్తిడి ప్రకటన చేసింది. ఈ ప్రకటనలో ఈ రంగంలోని వర్తకులు ఎంతో ఆనందించారు. అయితే వీరి ఆశలన్ని, నిరాశయినట్లు ఈ దిగువ అంకెలే తార్కాణం.

వాగనుల సేరు మీటరు గేజులో 1960 సం. లో 1400 వాగన్లు (210,000 టన్నులు) 1961 లో 1340 వాగన్లు (20600 టన్నులు), 1962 లో జూన్ వరకు 6 మాసాలలో 836 వా. (12510 టన్నులు), ఎగుమతులు జరిగాయి. బ్రాడ్ గేజి పనులకై జూన్ 11 నుండి జూలై 15 వరకు రవాణా నిలిపి వేసారు. 1962 జూలై నుండి 1963 ఏప్రిల్ వరకు అంకెలు ఈ విధంగా ఉన్నాయి.

మాసం:	వాగన్లు	వాగన్లు	మాసం	
జూలై	16	డిసెంబరు	67	
ఆగస్టు	14	జనవరి	78	
సెప్టెంబర్	37	ఫిబ్రవరి	38	
అక్టోబరు	15	మార్చి	22	
నవంబరు	22	ఏప్రియల్	71	

పై వివరాలను పరిశీలిస్తే జూలైనుండి నవంబరువరకు వాగన్ల సప్లయి తగ్గిపోయినట్లు విదితమవుతుంది. అదేకాలములో (ప్రథమ అర్థ సంవత్సరానికి 836 వాగన్లు, రెండవ అర్థ సం. రానికి 160 వాగనులు మాత్రం సప్లయి చేయబడినాయి. ఈ విషయంలో ఈ వర్తకులు ఎవ్వో విజ్ఞప్తులు, రాయబారాలు చేయటం జరిగినందున 1962 డిసెంబరునుండి ఏప్రియల్ వరకు ఎగుమతులు కొద్దిగా మెరుగయ్యాయి. మాసానికి 55 వాగనుల వంతున జరిగాయి.

1962 మే 30 న రైల్వేల ఉపమంత్రి శ్రీ రామస్వామిని ఈ వర్తకులు కలుసుకున్నప్పుడు రోజుకు 35 వాగన్లు సప్లయి చేసి వీలునుబట్టి పెంచుతామని చెప్పటం జరిగింది. ('ఆంధ్రపత్రిక' 2—6—62) కాని అమలులకు రాలేదు.

1962 ప్రథమ అర్థ సం. 834 వాగన్లు, రెండవ అర్థ సం. 171 వాగనులు మాత్రం ఇవ్వటంవల్ల రెండవ అర్థ సం. లో 663 వాగన్ల బియ్యం రైల్లో రవాణా జరగలేదు. నెలకు 120 వాగన్లు సప్లయి కానందున ఈ ప్రాంతములోని చల్లపల్లి, అవినిగడ్డ, బంటుమిల్లి, పెడన, వగైరా గ్రామాలలోని మిల్లర్లు గుంటూరు, విజయవాడ, తాడేపల్లి, నత్తెనపల్లి వగైరా స్టేషనుల ద్వారా ఎగుమతి చేయటం జరిగింది. ఆవిధంగా ఒక్కొక్క మిల్లు నెలకు 12 నుండి 15 వాగనుల వరకు ఎగుమతి చేశారు.

లారీలో ఎగుమతి చేసేందుకు ఒక బస్తాకు లోడింగ్, అన్‌లోడింగ్ ఖర్చులతో బస్తాకు రు. 1 నుండి రు. 1—50 వరకు అవుతుంది. వాగను సరుకుకు రు. 400 లు ఖర్చు, వాగన్లు లభించనివారు బెంగుళూరు మొదలగు ప్రాంతాలకు ఎగుమతి చేస్తూ వచ్చారు. లారీల ఎగుమతి అన్ని కాలాలలోను సాధ్యంకాదు. లారీ ఛార్జీ రైల్వే రేటుకు 2 లేక 3 రెట్లు వరకు ఉంటుంది. ధరలో ఎక్కువ లేదా ఉప్పుడే లారీలో పంపటం జరుగుతుంది. రైలు ఛార్జీకంటే తక్కువ ఛార్జీలో రవాణాకు సదుపాయాలు లేవు. కాన రవాణాకు తగినన్ని వాగనులు కేటాయించుటే సరైన పద్ధతి.

బందరు రైల్వే స్టేషనుపై ఆధారపడిన మిల్లులు బందరులో 20, బందరు, కూచిపూడి, మంటుసాలవరకు 15, నాగాయలంక వరకూ 20 పెడన—బంటుమిల్లి 17మిల్లులు ఉన్నాయి. వీటిలో 8 ఉప్పుడు బియ్యం తయారు చేస్తాయి. సుమారు 15 శాతం ఉత్పత్తి అంటే 100 వాగన్లవరకు తయారు జరుగుతుంది. ఇది అంతా కేరళ రాష్ట్రానికి ఎగుమతి అయ్యే పరుకు. 350 వాగన్ల పచ్చిబియ్యంలో 50 వాగన్లు కూడా కేరళకు పోతాయి. 150 వాగన్లు బెంగుళూరుకు ఎగుమతి అవుతాయి. ఇక్కడ తయారైన 500 వ్యాగనుల పచ్చిబియ్యం, 100 వ్యాగనుల ఉప్పుడు బియ్యంలో కేరళకు 150, మైసూరు రాష్ట్రంకు 150, ఇతర ప్రదేశాలకు 150 వాగన్లు ఎగుమతి అవుతున్నట్లు తేలుతున్నది. కాన వాగన్ల సప్లయి ఎల్లప్పుడూ ఒక్క కేరళ ప్రాంతానికే ఉంది, బెంగుళూరు, ఇంకా ఇతర ప్రాంతాలకు లేకపోవటం జరుగుతున్నట్లు తెలుస్తున్నది. అలాగాక వారంలో 3 రోజులైనా, ఇతర ప్రాంతాల(కేరళగాక)కు కూడా ఇవ్వటం అవసరం.

మీటరు గేజి కాలములో నెలకు 250 వాగనులు జరిగినప్పుడు, ఈనాటి బ్రాడ్‌గేజిలో 400 వాగన్లు మిల్లర్లు ఎగుమతి చేయగలరా? అనే వాదం ఒకటి ఉన్నది. పైన వివరించిన బియ్యం తయారైనప్పుడు మిల్లర్లు ఎగుమతి చేసేందుకు సిద్ధంగానే ఉంటారు. లాభము కోసరం వ్యాపారం చేసేవారు ఎగుమతులు చేయగలరా? అనే వాదం సరైనదికాదు.

వివిధ ప్రాంతాలకు వాగన్లు సప్లయి చేయక రైల్వే అధికారులు ఫ్రీబజరి మానం మండి కేరళ ప్రాంతానికే వాగన్లు సప్లయి చేయటం జరుగుతున్నది. సరుకు ఎగుమతి చేసేవారి ఇష్ట ప్రకారం కేటాయించక పోవటం ఈ అధికారులు జరుపుటవల్ల, అవసరములేని వారికి వాగన్లు కేటాయించటంవల్ల అనేక అక్రమ మార్గాలకు దారి తీస్తుంది. రైల్వే అధికారుల నిర్ణయం ప్రకారం వాగన్లు తీసుకుని ఉప్పుడు బియ్యం ప్రాంతానికి వచ్చిబియ్యం పంపి, (ఆ మార్కెటు పరిస్థితులు తెలియక) అనేక విధాల నష్టములు పోతున్నారు.

రాష్ట్రప్రభుత్వ విధానం

ఈ పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం కనీసపక్షం బాధ్యతలు కూడా ఉన్నాయి. రైతువిల్లలను ప్రభుత్వం పాడియుచ్చే పశువులవలె చూస్తున్నదేగాని, వారికి తగిన అనుకూల పరిస్థితులు కలిగించి ఎగుమతి వ్యాపారం ప్రోత్సహించి, తద్వారా ఆదాయం పెంచుకునేందుకు శ్రద్ధ చూపటంలేదు. శ్రీ లోకనాథన్ నివేదిక ప్రకారం బియ్యము వ్యాపారములోనే ప్రస్తుతాదాయానికి మూడు రెట్లు ఆదాయం నష్టము అగుతున్నట్లు ప్రకటించినారు. అది అలా వున్నప్పటికి, రాష్ట్ర ప్రభుత్వంవారు, రాష్ట్రేతర వ్యాపారమునకు రాష్ట్రమందలి వ్యాపారానికి తేడా మాపటం సమంజసంగాలేదు. ఎక్కడ బియ్యం అమ్మినను వారు నిర్ణీతమైన పన్ను విధించవచ్చును. అనగా 3 శాతం పన్ను తెళ్కల్లో మూడు రెట్లు పన్ను నష్టముగాన 10 శాతం పన్ను ధాన్యముపై విధించి వారి ఆదాయాన్ని పెంచవచ్చును. ఇది వ్యాపారస్తులకు అనుకూలం. ఎందుకనగా, కొత్త పంటలో ధాన్యం రు. 23 లు ఉంటుంది. పాత ధాన్యం రు. 27 లు ఉంటుంది. 10శాతం అనగా 23 +2.30=25.30 అనగా కొత్త పాత ధాన్యములకు సరాసరిగా ఉంటుంది. దీనివల్ల పన్ను రూపంలో అధికదాయం వస్తుంది. టర్నోవరు టాక్సుగా ఒక కోటి రూ. తెక్కచేసి యున్నారు శ్రీ లోకనాథన్. టర్నోవరు ప్రకారము రూ. 13 వేలు ఖరీదు గల వాగనుకు రూ. 16 లు వంతున పన్ను చెల్లించవలసియుంటుంది. మిల్లర్లకు సామాన్యముగా బస్తాకు ఒక రూపాయి మార్జిను ఉండటం కష్టం. కమీషను వర్తకులకు 75 రూ. కమీషను వచ్చినా, ఇందులో ఎస్టాబ్లిష్‌మెంట్సు ఖర్చులు మొదలైనవి మూడవ వంతు ఉంటాయి. మామూలుగా ఒక లక్ష టర్నోవరు అనగా (ఎనిమిది) వాగన్లు వ్యాపారం చేయలేనిచో ఆ వ్యాపారములో లాభము ఉండదు. అట్టి సమయములో 12 లక్షల టర్నోవరకు లాభము. 7200 టర్నోవరు టాక్సు 1500 రూ. ఈ ఆదాయంలో ఖర్చులు పోగా నికరాదాయం రు. 4000 లున్నచో ఆదాయపు పన్ను రు 200 లుంటుంది. కాని, టర్నోవరు టాక్సు అన్నిటినిమించిన టాక్సుగా వర్తకుని క్రుంగతీయు ననుటలో సందేహములేదు. వ్యాపారస్తుని ప్రోత్సహించి వారినుండి పన్ను వసూలు చేయాల్సిన ప్రభుత్వం ఈ పద్ధతి పాటించడం న్యాయం కాదు. దీనికి పెనాల్టీ 7 రెట్లు అంటే రు. 10,500 అది కూడా దెల్పించని వారికి ఏమి శిక్ష వేస్తారో తెలియదు.

ఇతర రాష్ట్రాలలో జరిపే వ్యాపారం యావత్తూ బ్యాంకు ద్వారానే జరుగుతుంది. ఇందులకు సంబంధించిన డాక్యుమెంట్లు ద్వారా జరిపే ఈ బహిరంగ వ్యాపారం కూడా సమ్మతనే అధికారులనటం హాస్యాస్పదంగావుంది. బట్టలపై నున్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వము 3 కు బదులుగా 10 శాతమున్నూ, కేంద్ర ప్రభుత్వం 2 లేక 3 శాతం ఏకముఖంగా టాక్సు విధించుట ఉచితంగా ఉంటుంది. ద్విముఖముగా లేక బహుముఖములుగా టాక్సుల విధించుట వ్యాపారాన్ని నిర్బంధించటయే అవుతుంది. ఈ విధానం ఒక ఏడాది అమలు చేసి, అవసరమనుకు పక్షంలో సింగిల్ పాయింట్ టాక్సు కొనుగోలు స్థాయిలో విధించవచ్చు.

శ్రీ లోకనాథన్ మిల్లర్లు 3 శాతం కొనుగోలు పన్ను వ్యవసాయదారునివద్ద తగ్గించుకునుచున్నారని రెండు మూడుపార్టు వారి నివేదిక 6 వ పేజీలోను, తరువాత 126 వ పేజీలో వేరుసెనగపైన, పసుపుపైన పన్ను వ్యవసాయదారు నెత్తిన రుద్దుచున్నారని వ్రాసియున్నారు. ఇది ఎంతవరకు నిజమో మిల్లర్లూ—వారూ వారూ—ఆలోచించాలి.

ఈ విషయాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి, కేంద్రానికి తగిన విధముగా నచ్చచెప్పి, ఎగుమతులకు లోజుకు 10 వాగన్ల వంతున కేటాయించి, ప్రతి రైలు బండికి వాగన్లు తగిలించేటట్లు చేయటం, లోజు వారీగాగాని, లేక ప్రతి నాల్గు లోజుల కొక పర్యాయము వాగన్లు కేరళ, బెంగుళూరు తదితర స్టేషన్లకు వరుసక్రమంలో ఇచ్చేట్లు ఏర్పాట్లు చేయించి, ప్రస్తుతం ఎగుమతులకు వ్యాపారస్తులు పడే బాధలనుండి వారికి విముక్తి కల్గించేటట్లు చూడటం అవసరం.

ఏ కొద్ది లాభమున్నా, వ్యాపారులు వర్తకం మానరుకదా? లాభములేక ప్రభుత్వ సంస్థలు గాని, సహకార సంస్థలుగాని నడుపబడవు కదా? అట్టి సమయములో బియ్యము వ్యాపారాన్ని లాభ రహితమైన మార్గమున నడుపుట ఎంతో శోచనీయం.

కొనుగోలుదార్లవల్ల రైతుల దురవస్థలు

శ్రీ కె. సుబ్బారెడ్డి

రైతులను ధాన్యం అధికముగా పండిందనమని ప్రభుత్వమువారు ప్రోత్సహిస్తున్నారు. అధిక సహకారం ఇప్పుడు ముఖ్య అవసరమని రైతు కూడా గుర్తించియున్నాడు. అంతవరకు బాగుగానేయున్నది. కాని రైతు పండించిన ధాన్యమును అమ్మవలసివచ్చినప్పు

బొకారో అమెరికా సహాయం:

త్వరలో నిర్ణయం జరుగుతుందని సుబ్రహ్మణ్యం

నిర్వహణకు ఏర్పడే లోటు పెనిభారత్ అధీనంతోనే అని వివరణ

న్యూఢిల్లీ, మే 22 — బొకారో కర్మాగారం నిర్మాణం వ్యవహారంలో తాము చేయగల సహాయాన్ని గూర్చి అమెరికా ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెంటనే ప్రకటించగల్గుతుందన్న ఆశను కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు పత్రికా విలేఖరులతో వ్యక్తంచేశారు.

అమెరికా ప్రభుత్వం ఎప్పుడు తన నిర్ణయం చేసుకుంటుందో తనకు తెలియదని, కాని ఆ ధ్యక్షుడు శ్రీ కెనెడి ఇచ్చిన హామీ ధైర్యాన్ని కల్గిస్తున్నదని శ్రీ సుబ్రహ్మణ్యం తన్నారు.

"బొకారోకర్మాగారం మూడో ప్రణాళికలోనే, అయితే అందులో ఉత్పత్తినాల్లో ప్రణాళికలో ప్రారంభం కావచ్చు" అని విలేఖరులు గట్టిగా నిగ్గతీసి అడిగిన ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

బోకారోను నిర్వహించడానికి విర్యాట చేయబడుతున్న కొత్త సంస్థ భారత ప్రభుత్వం అధీనంలోనే వుంటుందని, ఈ కార్మాగారంలో అమెరికాకు భాగస్వామ్యం ఇవ్వడం అన్న సమస్యేలేదని, ఇక భారతదేశంలో పైప్రైవేటు సంస్థలను చేర్చుకోవడం అన్నది ఆచరణ సాధ్యమైనవిషయం కాదని శ్రీ సుబ్రహ్మణ్యం స్పష్టపరిచారు.

ఈ కర్మాగారం యాజమాన్యాన్ని గూర్చి మాట్లాడుతూ, అది అమెరికావేత నిర్వహింపబడటం, భారతదేశంచేత నిర్వహింపబడాలా అన్నది ఇక్కడ సమస్యకాదని, ఈ కర్మాగారాన్ని ఎట్లా నిర్వహించడం అన్నదే అసలు సమస్యని ఆయన చెప్పారు.

"అమెరికా నుండి మనుష్యులు వెళ్లివచ్చిన ఈ కర్మాగారాన్ని నడుపుతారనే ఆపోహకు, ఇతమైన అంగబలం విషయంలో అమెరికా సమస్యలు అమెరికాకు వున్నాయి. అందువల్ల మిక్కిలి నిపుణులైనవారు ఎంతమందో మనకు కావాలి" అన్నారు.

నేపాకు అదనంగా చైనా సేనల రాక

గాంగ్‌టాక్, మే 21: ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో (నేపా) మెక్‌మహన్ రేఖకి ఉత్తరంగా కామెంగ్, సియాంగ్ డివిజన్ల సమీపప్రాంతాలకు చైనీయులు ఇటీవల రెండు డివిజన్లసైన్యాలు రప్పించారు.

చైనీయులు కేంద్రవిభాగంలో తమ తమ ఉనికి దెబ్బతినకుండా నేపా విభాగానికి పటాలాలు తరలిస్తున్నారు.

వీరు ఖాల్‌కైపెట్టి పెట్టి, సిముట్టాడ ఉపనివ్వరు చైనీయులు మధ్య టిబెట్ నుంచి నేపాకైవుకు, లడక్‌కైవుకు తమ సైన్యం అంతటిని తరలించారు.

పిడుగుపడి ఇల్లుదగ్ధం

కాళహస్తి, మే 22: రేణిగుంట సమీపంలోని కృష్ణాపురం గ్రామంలో ఈ నెల 18 వ తేదీన ఒకరి యింటిపై పిడుగుపడిన ఫలితంగా ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఇంటిలోని 10 బస్తాల ధాన్యము కాలిపోవటమే గాకుండా ఒక కోడెదూడ కూడా చనిపోయింది. ఇంటి యజమాని ఈటిపాక లక్ష్మయ్య ప్రమాదంలో చిక్కుకొన్న లక్ష్మయ్యభార్యను బయటకు లాగటంతో ఆమె ప్రాణాలు దక్కాయి. వ్యం. వి.

కృష్ణశాస్త్రి

హైదరాబాదు, మే 22: ప్రఖ్యాత తెల్గు కవి శ్రీ డి. వి. కృష్ణశాస్త్రిని ఆలిండియా రేడియో తెలుగు కార్యక్రమాలకు (హైదరాబాదు, విజయవాడ, మద్రాసు)సలహాదారుడుగా నియమించారు. 1963 జూన్ 1 నుంచి ఆయన ఈ పదవిలో ప్రవేశిస్తారు.

అమోహ ఎన్నికలలో ఉత్సాహంగా పాల్గొని ఆచార్య కృపలానీని గెలిపించిన ఓటర్లు—ఒక పోలింగ్ బూత్ దృశ్యం.

దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశం

చర్చకు రాగల అంశాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 22: దక్షిణప్రాంతీయ మండలి ఈసారి హైదరాబాదులో సమావేశం కానున్నది. మే 28 వ తేదీన ముఖ్యమంత్రి అధికార నివాసభవనం 'గ్రిప్ హౌస్'లో ఈ సమావేశం జరుగుతుంది.

సమావేశంలో పరిశీలించే విషయాలలో జాతీయ అత్యవసరపరిస్థితిలో చర్చ, జాతీయ అత్యవసరపరిస్థితి ప్రభావం మానవత్ వివిధ యోగదళాన్ని బూస్టాలించటం, ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి బదిలీఅయ్యే ఉద్యోగుల విద్యార్థుల విద్యాలయాల్లో కొంతకాలం స్థానాలు కేటాయించేసమస్య, పారదల నివారణ, దక్షిణరాష్ట్రాలన్నిటికీ ఒకే రాజధాని సమస్యపరిష్కారం, భాషా అల్పసంఖ్యాకుల సేవాసదనం భవనం, సంరక్షణాలకు సంబంధించినవిషయాలు ఉన్నాయి.

చివరి అంశం విషయంలో సమావేశం అస్సాం ఆంధ్ర, మద్రాసు, కేంద్ర విద్యామంత్రులు, శ్రీ పట్టాభిరామారావు, శ్రీ సి. సుబ్రమణ్యం, శ్రీ పట్టం తాణుపిళ్లై సమక్షంలో చివరిదశకు పరిశీలిస్తుందని అధికార ప్రతినిధి వేణుపత్రికాప్రతినిధులకు వెల్లడి చేశారు.

దక్షిణప్రాంతీయ మండలిలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, ఆర్థికమంత్రి, శ్రీ వి. బ్రహ్మానందరెడ్డి, రవాణాపారిశ్రామికమంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్ ప్రతినిధ్యం వహిస్తున్నారు.

తిప్పరాజుపల్లెలో హత్య

రాజంపేట, మే 22: రాజంపేట తాలూకా తిప్పరాజుపల్లె నివాసి గడ్డం శెట్టి గురువయ్య శెట్టిని ఘూనాలు 9 వ తేదీ రాత్రి ఎవరో గొంతుకోసి చంపినట్లు తెలుస్తోంది.

గురువయ్యశెట్టి తన యింటిలో నిద్రపోతుండగా వేసుకులు యింటిలో ప్రవేశించి కత్తితో గురువయ్యశెట్టి గొంతుకోసి ప్రాణం తీసి, అంటిపోవున్న రొక్కం రు 5 వేలు, 41 తులాలు 6 అణాల ఎత్తు, బంగారం ఎత్తుకుపోయినట్లు తాడా యివ్వబడినట్లు తెలుస్తున్నది.

పోలీసు ఇన్‌స్పెక్టరు శ్రీ ముని రత్నం, సబ్-ఇన్‌స్పెక్టరు శ్రీ ఏ. సత్యనారాయణ, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కృష్ణారెడ్డి, తదితర పోలీసు అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. (స్వ. వి.)

టారిఫ్ అడ్డంకుల సడలింపు: "గాట్" రాజ్యాల అంగీకారం

ఖరు గురాజ్యాల వ్యాపారాభివృద్ధికి ప్రత్యేక ఏర్పాట్లు: జనీవాసభ సమాప్తి

జనీవా, మే 22:

అంతర్జాతీయ వ్యాపారంలో నిర్బంధాలను సడలించే విషయమై ఇక్కడ నిన్నటితో సమాప్తమైన "గాట్" దేశాల సమావేశంలో ఏకగ్రీవమైన ఒప్పందం కుదిరింది.

"ఇది చాలా శుభ ప్రారంభం"అని ఈ కుదిరిన ఒప్పందాన్ని అమెరికా ప్రతినిధి, అమెరికా అధ్యక్షుని ప్రత్యేక దాయబారి శ్రీ హెర్టర్ అభివర్ణించారు. ఈ సభలో "ఉదార వ్యాపార పద్ధతులకు" విజయమైన విజయం లభించిందనిగూడా అయన అన్నారు.

ఈ సభ చివరిదశలో కామన్‌వెల్త్ దేశాలైన కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండులకు, సమష్టి వివిధ దేశాలకు "టారిఫ్ సమస్యలను" గూర్చి తీర్మానంలో పాడబడిన పదజాలాన్నిగూర్చి తగాదా వచ్చింది. చివరికి ఆ శబ్దజాలాన్ని మార్చడంద్వారా ప్రతిష్టంభన తొలగించబడింది.

ఇక్కడ ఈ సమావేశం అంతమైంది గనుక ఇప్పుడు శ్రీ హెర్టర్, ఈ మంత్రనాలను గూర్చి, నిర్ణయాలను గూర్చి అమెరికా అధ్యక్షునికి నివేదించడానికి వాషింగ్టన్‌కు బయలు దేరిపోతున్నారు. అయన తనతో చెప్పే విషయాలను దృష్టిలో వుంచుకొని శ్రీ కెనెడి తాను బిరోపే దేశాలతోను, ఇతర దేశాలతోను జరుపనున్న మంతనాలకు ప్రతిపదికలు నిర్ణయించుకుంటారు.

"ఇప్పుడు జనీవాలో జరిగిన ఈ మంతనాలలో ఎవరికి పైచేయి అయింది అన్నది సమస్యకాదు. ఏది సాధింపబడిందో, అది అందరికీ మేలు చేకూరేదిగ అవునోకాదో ఆలోచించాలి" అని శ్రీ హెర్టర్ ఇక్కడ సభ పూర్తి అయిన అనంతరం పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

సమష్టి వివిధ ప్రత్యేక పరిస్థితులను ఈ సభ ఆమోదించింది, టారిఫ్ రేట్లు అధికం వున్నగా సందర్భాలలో ప్రత్యేక నిబంధనలను వాడు అనుసరించవచ్చునని గూడా శ్రీ హెర్టర్ వెల్లడి చేశారు.

కాని బ్రిటిష్ ప్రతినిధి (ఎరిక్ వింథాం వైట్ ఇంతటి సంతృప్తిని ప్రకటించడం లేదు. "ఒక్కటి జరిగిన ఏర్పాట్లు అమలులోకి వచ్చినప్పుడు గదా, సంతోషించవలసింది" అని ఆయన అన్నారు.

వెనకబడివున్న దేశాల వ్యాపార సమస్యలను గురించి గూడా ఈ సమావేశం చర్చించింది. ఈ దేశాల ఆర్థికాభివృద్ధికి విలుగా వ్యాపారాభివృద్ధికి అనువైన కార్యక్రమాన్ని ఈ సభ అమోదించింది.

టారిఫ్ రేట్ల తగ్గింపు విషయంలో సమష్టి వివిధ దేశాలు, అమెరికాకు వచ్చిన తగాదా గూడా సవ్యంగా పరిష్కారమైంది.

ఉత్తర కరోలినాలో నీగ్రో ప్రదర్శనలు

1000 మంది అరెస్టు

డర్హాం (ఉత్తర కరోలినా), మే 21 నిన్నరాత్రి డర్హాం, గ్రీన్‌బరోలో నీగ్రోలు జరిపిన ప్రదర్శనలో 1000 మందికి పైగా అరెస్టయ్యారు. ఫలహారశాలలు, సినిమా థియేటరులకు నీగ్రోలను రానివ్వనందున వారి ప్రదర్శనలు జరిపారు.

ఇవాట సుమారు 600 మంది నీగ్రోలు అరెస్టయ్యారు. గ్రీన్‌బరోలో కనీసం 400 మందిని అరెస్టుచేసినట్లు తెలుస్తున్నది. ఇది వరలో నీగ్రోలుజరిపిన ప్రదర్శనల్లో 500 మంది అరెస్టయ్యారు.

ప్రదర్శనలు ప్రారంభమైన తర్వాత టర్హాంలోని రెండు ఫలహారశాలలు నీగ్రోలను రానిస్తున్నాయి కాని మరో నాలుగు ఫలహారశాలలు, ఒక సినిమాథియేటరు శ్వేతజాతీయులను మాత్రమే రానిస్తున్నాయి.

డర్హాం, మరో నాలుగు పట్టణాల్లో అరెస్టయిన ప్రదర్శనకారులను నేరస్థులుగా పరిగణిస్తూ ప్రాథమికకోర్టు చెప్పిన తీర్మానాన్ని నిన్న అమెరికా సుప్రీంకోర్టు త్రోసివుచి ంది,

రష్యాచే మరో స్పుత్నిక్ ప్రయోగం

మాస్కో, మే 22: రష్యా నేడు ఒక స్పుత్నిక్‌ను ప్రయోగించింది. అందులోని పరికరాలన్నీ బాగానే పనిచేస్తున్నట్లు టాస్ వార్తాసంస్థ తెలియజేస్తున్నది.

కొత్త వంతెనకు ప్రారంభోత్సవం

మంత్రి శ్రీ అహ్మద్ అలీఖాన్ చే

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, మే 22.: ఇక్కడ కత్తిపూడి-నరసింహపురం రోడ్డులో రు 20 లక్షలు ఖర్చు చేసి నిర్మించిన "సాల్ట్ బ్రిడ్జి"కి ఆంధ్ర ప్రదేశ్ రహదార్ల మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ వంతెన వెడల్పు 42 అడుగులు వంతెన పొడవు పక్కల చివర 8 అడుగుల వెడల్పు కాలిబాటలు వేయబడినవి. ఇరువైపుల వంతెన నిర్మాణము ఆంధ్రప్రదేశ్‌లో యిదే ప్రథమం. పథకాధిపతి ఇంజనీరింగ్ సిడికెట్‌కు చెందిన శ్రీ వి. డి. ప్రసాదరావు, శ్రీ నున్నా సుబ్రహ్మణ్యంగార్లు యీ వంతెనను నిర్మించారు. 'ప్రీ స్ట్రెస్డ్ కాంక్రీట్ కంపెనీ ఆఫ్ సౌత్ ఇండియా' వారు వంతెన నమూనాను రూపొందించారు.

ఈ వంతెనకు లోడుగా, వాసిష్ఠ నదిపైన, ఆలమూరువద్ద వంతెనల నిర్మాణము పూర్తి అయినప్పుడు సెంటర్ బెల్టాలో సరాసరి రాకపోకలు సరాటంగంగా సాగుతవి.

వ్లాడిమీర్ సుస్లాప్‌కు సమితి ఉద్యోగం

దివ్యరాజ్యసమితి, మే 21: సోవియట్ విదేశాంగశాఖ సలహాదారులలో ఒకరైన శ్రీ వ్లాడిమీర్ సుస్లాప్‌ను సమితి భద్రతామండలి శాశ్వత సభ్యుల ఉపకార్యదర్శి దయిన సమితి కార్యదర్శి నియమించారు.

ఇరవైఏడు ఈ స్థానంలో శ్రీ ఎర్‌బెనీ కిసెలెవ్ పనిచేశారు. ఆయన మరణించినందువల్ల ఇప్పుడు ఈ నియామకం అవసరమైంది.

రక్షణ నిధికి పెళ్లికానుకల సమర్పణ

కాళహస్తి, మే 22: ఇక్కడ లైను యిన్‌స్పెక్టరుగా పనిచేస్తున్న శ్రీ అజీజ్ తన వివాహ సందర్భంగా ఈ నెల 16 వ తేదీన బహుమతులుగా వచ్చిన రు. 34 లు దేశరక్షణ నిధికి ఏకాంతంగా యిచ్చారు. ఈ సొమ్మును మునిసిపల్ కమిషనర్ శ్రీ కృ. రామచంద్రగారికి అందజేశారు.

రాజధాని వార్తలు

గిడ్డంగి రసీదులపై బ్యాంక్ అడ్వాన్సులు

రిజర్వు బ్యాంకు ఆదేశం సవరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 22: గిడ్డంగి రసీదులపై బ్యాంకులు యిచ్చే అడ్వాన్సులపై విధించిన ఆంక్షల ప్రభావాన్ని రిజర్వు బ్యాంకు దృష్టికి తెచ్చి విమర్శించారు. రిజర్వు బ్యాంకు వారితో చర్చలు జరుపడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగి సంస్థ (స్టేట్ వేరింగ్ కార్పొరేషన్) మీర్జా అబ్బాస్ బేగ్ కమిటీలోని డైరెక్టరు)ను నియమించింది.

డిప్యూటి గవర్నర్ శ్రీ కాళ్లే, సిగ్నిఫికెంట్ డైరెక్టరు డా॥ బి. శివరామకృష్ణతో శ్రీ బేగ్ జరిపిన చర్చల ఫలితంగా రిజర్వు బ్యాంకు తన ఆదేశాన్ని యిప్పుడు సవరించింది. తనఖా బిల్లు కంట్రోలు విధానం పర్తింపును 1-4-62 తరువాత నెలకొల్పబడిన మూతన గిడ్డంగులకు మినహాయిస్తూ రిజర్వు బ్యాంకు ప్రకటించింది. 62 ఏప్రిల్ 1 వ తేదీకి ముందు నెలకొల్పబడిన గిడ్డంగుల కేంద్రాలకు యిప్పుడు ప్రత్యేక పరిమితులు నిర్ణయించింది. గిడ్డంగి రసీదులు మినహా యితర షిప్పింగ్ డాక్యుమెంట్లు అడ్వాన్సులకు లోబడి వుండేట్లుగాన ఈ ప్రత్యేక పరిమితులు నిర్ణయించబడినవి. విగుణుడనాన్ని గిడ్డంగి రసీదులపై యిచ్చే అడ్వాన్సులకుగాను అల్పశుల్కాన్ని రిజర్వుబ్యాంకు తన ఆదేశాన్ని సవరించింది. ఇతర అడ్వాన్సులకు నిర్ణయించిన మొత్తాలనుండి, ఆవసరమైన తోడుగ గిడ్డంగి రసీదులపై అడ్వాన్సులు ఇచ్చే నిమిత్తము నిధులను వినియోగించే స్వేచ్ఛ బ్యాంకులకు ఈ సవరణవల్ల లభిస్తుంది.

రిజర్వుబ్యాంకుయొక్క పునర్నిర్ణయించబడిన ఆదేశములవల్ల కొత్త కేంద్రాలకు ప్రారంభించే కార్యక్రమాలు నిర్వహణకు, పాలవాటిని సుస్థిరపరచేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగి సంస్థకు దగినంత అవకాశము అలభిస్తున్నది.

అంచనాలసంఘం సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 22: మే 28,29 తేదీలలో 1963-64 అంచనాలసంఘం శాసన సభ భవనాలలోని కమిటీ గదిలో సమావేశమవుతుంది. ఈ సందర్భంలో శాసనసంఘం సహకార పంచదారమిల్లులనుగురించి అజెండాలోవున్న అంచనా అనుగూర్చి చర్చిస్తుంది.

శ్రీనివేధించినందుకు రు 40 లు జరిమానా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 22: సోమవారంనాడు మలక్‌పేట ఆంధ్ర కాలనీలో ఒకస్త్రీని వేధించిన నేరానికి 8 వ నంబర్ మెట్రోపాలిటన్ మజిస్ట్రేటు శ్రీ కరవాలి రావు నిన్న బి. రాజాకు రు 40 ల జరిమానా విధించి, ఆ మొత్తం చెల్లించలేని పక్షంలో వారంరోజుల జైలు శిక్ష విధించారు. జరిమానా చెల్లించలేకపోయినందున రాజాను జైల్లో పెట్టారు. రాజాను పట్టుకుని కేసుపెట్టి నది సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ కేతిత్ పెర్వాద్ తివారీ.

ఫిల్ము కళాకారులకు బహుమతి ప్రదానం

హైదరాబాదు, మే 22: ఆంధ్రప్రదేశ్ ఫిల్ము జర్నలిస్టుల సంఘం చలనచిత్ర కళాకారులకు నిన్న రాత్రి రవీంద్ర భారతి నాటకమందిరంలో బహుమతి ప్రదానం కావించింది. రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీనరయ్య ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించి బహుమతులను పంచిపెట్టారు.

నటుడు పద్మశ్రీ అశోక్ కుమార్, సంగీత దర్శకుడు, శ్రీ మదన్ మోహన్, నేపథ్య గాయకురాలు శ్రీమతి సుశీలమ్మగారు, నటి కుమారి శశికళ ప్రభృతులు బహుమతులను స్వీకరించారు.

సంఘాధ్యక్షుడు శ్రీ లోహిదీ ఈ కళాకారులకు సన్మానపత్రాన్ని చదివారు.

మంత్రి తన ప్రసంగంలో రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి గాంచటానికి పన్నుల రాయితీలను పెంచే సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చెప్పారు. చలనచిత్ర పరిశ్రమకు సంబంధించిన మరికొన్ని కోర్సులను హైదరాబాదులో ప్రారంభించటానికి రాష్ట్రేతర ప్రముఖులను ముందుకురావాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉదారవంతమైన చలనచిత్రాలు నిస్తుందని వారు హామీనిచ్చారు. అత్యవసర పరిస్థితిలో చలనచిత్ర కళాకారులు చేసిన అత్యావశ్యక సేవను వారు ప్రశంసించారు.

శ్రీ అశోక్‌కుమార్ ప్రభృతులు సముచిత రీతిని సన్మానపత్రాన్ని స్వీకరించారు. శ్రీ కర్టిస్ పాస్టేన్ తదిన సమర్పణ గావించారు. బొంబాయి కళాకారిణి, కుమారి శ్యామలత పాట కచేరి జరిగింది.

హైదరాబాదులో చక్కెర వర్తకుని అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 22: కనీస ప్రజల ధర్మాలను పుక్కిరించుకొని, మల్టాస్‌జారు పరిమితి ఇన్‌స్పెక్టరు శ్రీ వెంకట్రామరెడ్డి మిర్చీలాల్ అండ్‌పై దాడి జరిపి, చక్కెర అమ్మడానికి నిరాకరించిన వ్యక్తిని అరెస్టుచేసి, ఒక మణుగు చెక్కెరను స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేయబడిన వ్యక్తిని మేజిస్ట్రేటు ముందు హాజరుపరచడము జరుగుతుంది.

మెటలర్జికల్ లేబొరేటరీ హైదరాబాద్‌లో ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 22: రక్షణశాఖ తాబాలు లోహపరిశోధన ప్రయోగశాలను (మెటలర్జికల్ లేబొరేటరీ) ఒకదానిని కేంద్ర ప్రభుత్వం ఇక్కడ నెలకొల్పుతుందని నిశ్చయ నీయంగా తెలిసింది.

రక్షణశాఖ తాబాలు లేబొరేటరీలో ఇది రెండవది. మొదటిది రక్షణ పరిశోధన, అభివృద్ధి లేబొరేటరీ. రెండవది రక్షణశాఖకు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ లేబొరేటరీ.

జవాన్ కుటుంబాలకు ఉచితవైద్య సహాయం

నిజామాబాద్ వైద్యుల సంసిద్ధత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 22: జవాన్ కుటుంబాలకు సహాయం చేయటానికి సమ్మతించిన నిజామాబాదు ప్రముఖులు వైద్యులు డా॥ ఎల్. ఎం. ఠాకూర్, డా॥ వల్లేకర్, డా॥ జి. శ్రీ అభయంకర్, డా॥ సుబేదార్, డా॥ మిస్. జి. జాన్, డా॥ శ్రీధరరావు, డా॥ సుబ్బారావు, డా॥ సిలియన్స్, డా॥ రుద్రరావు.

జవాన్ కుటుంబాలకు, వారిపై ఆధారపడినవారికి న్యాయ సహాయం అందించినందుకు సంతోషం, సహాయ సమితికి నిజామాబాదు న్యాయవాదుల సంఘం 11 మంది న్యాయవాదులతో ఒక సంఘాన్ని నియమించింది. ఈ సంఘానికి ప్రభుత్వ న్యాయవాది అధ్యక్షులు మిగతా సభ్యులు శ్రీయుతులు పి. సూర్యనారాయణ రావు, ఎం. నారాయణ రెడ్డి, కె. వి. శ్రీనివాస రావు, మురళీధర రావు కాండ్లికర్, కె. రామస్వామి, పి. వి. రాజ్ గోపాల్, షహీద్ అహ్మద్ బేగ్, మహ్మద్ యాకూబ్ అలీ, జి. నారాయణ రెడ్డి, నరహరి రావ్ రంజేల్కర్.

రక్షణ సంఘాల అధ్యక్షులు దళపతుల శిక్షణ శిబిరం

కొండపి, మే 23: కొండపి పంచాయతీ సమితి ఆధ్వర్యమున ఈ నెల 9 నుండి 15 వ తేదీవరకు గ్రామీణ ఆత్మరక్షణ సంఘాల అధ్యక్షులకు, దళపతులకు గ్రామీణ స్వచ్ఛంద సేవాదళములు, శ్రమికజ్ఞానులు గ్రామస్థాయిలో పనిచేయు విధమునుగూర్చి శిక్షణ యివ్వబడినది. శిక్షణ శిబిరమునకు శ్రీ ఐ. పర్వారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవ సభకు శ్రీ ఆర్. సుదర్శనరెడ్డి అధ్యక్షత వహించారు. బి. డి. ఓ. శ్రీ ఎం. పరమేశ్వరావు, ప్రధానోపాధ్యాయులు శ్రీ భుజంగరావు పంచాయతీ అధ్యక్షులు ఉపన్యసించారు. కొండపి సమితిప్రాంతంలో యిప్పటికి 1500 మంది స్వచ్ఛంద సేవాదళములో వలంటీర్లుగా చేరారు.

శ్రీమహాభారత మహోత్సవం

పాకాల, మే 23: చంద్రగిరి తాలూకా పాకాల గ్రామంలో యీ నెల 27 వ శ్రీ మహాభారత మహోత్సవం ధ్వజారోహణంతో ప్రారంభించబడును. ఆ రోజునుండి 25 రోజులు శ్రీ సాధుకృష్ణదాసుచే మహాభారత హరికథా కాలక్షేపము జరుపబడును. 31 వ తేదీ రాత్రినుండి వరుసగా 20 రాత్రులు ఆ భారత నాటక ప్రదర్శనములు ప్రదర్శింపబడును.

బర్మా కమ్యూనిస్టుపార్టీ నాయకుల శరణాగతి

రంగూన్, మే 22: బర్మా కమ్యూనిస్టు పార్టీకి చెందిన ముగ్గురు నాయకులు ప్రభుత్వ శరణాగతిని పొందారు. వారు: శ్రీయుతులు బోయోయిట్, బోసన్ టింట్, బోయోయాంగ్.



ట్యూబులర్ ఫోల్డింగ్ పర్నిచరును కొనండి

మద్రాసు వార్తలు

మద్రాసులో సినిమా రేట్లు హెచ్చింపు

పన్నులు పెరిగిన ఫలితం

మద్రాసు, మే 22 మద్రాసులో వచ్చే నెల నుండి సినిమారేట్లను పెంచుతున్నారు. కొత్త రేట్లు ఈవిధంగా ఉంటాయి. [ప్రస్తుతంలోని రేట్లు ప్రస్తుత రేట్లను సూచిస్తాయి.] 61 న.పై (49 న.పై), 84 న.పై (67 న.పై), రు 1-66 (రు 1-33), రు 2-50 (రు 2), రు 3-37 (రు 2-62 . ప్రదర్శన పన్నును 300 శాతం పెంచినందున సినిమా పోళ్ళు యజమానులు ఒక్కొక్క ప్రదర్శనకు రు 10 లు చెల్లించాలి. ఇంతవరకు వారు ఒక ప్రదర్శనకు రు 2-50 ల చొప్పున చెల్లిస్తున్నారు.

వినోదపు పన్నుపై సర్‌ఛార్జిని 100 శాతానికి పెంచారు. అందువల్ల సినిమాపోళ్ళ యజమానులు సినిమా ప్రవేశపు రేట్లను పైవిధంగా హెచ్చించారు.

ఈ పన్నులను పెంచటంవల్ల తమ వ్యాపారం దెబ్బ తింటుంది కొంతమంది పని వారిని తొలగించవలసి వుంటుందని ఒక యజమాని తెల్పారు. పై రెండు తరగతులు ప్రేక్షకులను ఆకర్షించకపోవచ్చునని క్రింది తరగతుల రేట్లను 25-35 శాతం తదనంగా పెంచనందున ఆ తరగతులకు వచ్చేవారు కూడా పల్గబడవచ్చునని వారు చెప్పారు. ప్రదర్శనను హెచ్చించినందున మూడు ఆటలను ప్రదర్శించటం లాభదాయకం కాకపోవచ్చునని ఇకముందు రెండు ఆటలనే ప్రదర్శించవచ్చునని వారు తెల్పారు.

తమిళ సినిమాలకు వెళ్ళే ఒకరిద్దరికి రేట్లు పెరిగినవిషయం తెలియజేసి, వారు మంచి సినిమారైతే ఎక్కువ డబ్బు పెట్టుకునైనా చూసా తున్నారు. కాకపోతే ఆ దే సినిమాను అనేకసార్లు చూసేబదులు ఒక్కసారే చూస్తామని వారుతెల్పారు.

మద్రాసు కార్పొరేషన్ కార్యాలయంలో వేసిన దర్యాప్తులవల్ల వినోదపు పన్నుపై కొత్త రేటు సర్‌ఛార్జి సూచనలు కూలంకంగా కార్పొరేషనుకు ఏటా సుమారు రు 51 లక్షల పైచిలుకు రాబడినవస్తుందని తెలిసింది. ఇంతవరకు ఈ విధంగానున్నన్న రాబడి రు 47 లక్షలు. ప్రదర్శన పన్నువల్ల ఇంతవరకు ప్రభుత్వానికి సిటా రు 2.5 లక్షల రాబడి వస్తున్నది. ఇందులో ఒకవీసం కూడా కార్పొరేషన్‌కు చందేదికాదు. ఇకముందు కొత్త రేటుప్రకారం వచ్చే రాబడి అంతా కార్పొరేషనుదే. అది రు 6 లక్షలు ఉంటుందని భావిస్తున్నారు. ఈ రెండుటివల్ల కార్పొరేషన్‌కు రు 57 లక్షల ఆదనపు ఆదాయం అలభిస్తుంది.

బస్సుల్లో పిల్లలకు అర్ధఛార్జీలు

మద్రాసు, మే 22: బస్సులలో ప్రయాణికులు విల్లోనేవడ్డతిని రద్దుచేయాలని పిల్లలకు అర్ధచార్జీ తీసుకోవాలని మద్రాసు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ గత సోమవారం కేంద్ర సాంస్కృతికసంస్థ సమావేశము తీర్మానించింది. సమావేశానికి శ్రీ ఆర్కాట్ దొరైస్వామి అధ్యక్షతవహించారు. ట్రాలీ బస్సులను ప్రవేశపెట్టాలని ఒక ఆనవాయితీకలుగు సూచించారు.

ఇంగ్లీషు కొనసాగింపు అవశ్యకత

సెలీ పైప్ పెన్ పోరం వారి ఆధ్వర్యంలో గత ఆదివారం మైలాపూర్‌లో జరిగిన సభలో, మద్రాసు విశ్వవిద్యాలయం ప్రొఫెసరు శ్రీ ఆర్. భాస్కరన్ మాట్లాడుతూ ఇంగ్లీషు భాషోపయోగాన్ని కొనసాగించవలసిన ఆవశ్యకతను నొక్కివక్కాణించారు. అధికారభాషగా హిందీని ప్రవేశపెట్టడము దేశాభివృద్ధికి దెబ్బతగలదన్నారు. "విద్యాసంస్థలు, న్యాయస్థానాలు, కాన్వెంటులు, పత్రికలు అన్నీ బ్రిటిష్‌వారి పద్ధతిన వుండిగా ఇంగ్లీషును పూర్తిగా తొలగించడము చాలా అవివేకము. ఇంగ్లీషు స్థానాన్ని హిందీ ఆక్రమించుకోవచ్చు. అయితే హిందీ ఇంగ్లీషు స్థాయికి అభివృద్ధి చెందినప్పుడే అలా జరగాలి. ఇంగ్లీషు స్థాయికి హిందీ అభివృద్ధిని 5 లేక 10 ఏండ్లు పొడించడం సాధ్యంకాదు." అని ప్రొఫెసర్ భాస్కరన్ అనారు. అంతకుముందు శ్రీ కె. ఇ. వైద్యనాథన్ స్వాగతము చెప్పారు. సమావేశానికి శ్రీ జి. మురుగనాథన్ అధ్యక్షత వహించారు.

కళాక్షేత్రం పాఠశాల

మద్రాసు, మే 22: తిరువాన్మియూర్‌లో తమ నూతన గదిలలో ఇళా శ్రేష్ఠము పాఠశాల జూన్ 21 న తిరిగి ప్రారంభించబడుతుంది.

మఖతాలాల్ గ్రూప్
అద్దకపు పాప్లిన్‌లు
MAKATLAL GROUP
న్యూ కోరక్ (కోరక్) అహమదాబాద్ . న్యూ కోరక్ పడియాడ్ ప్లాండర్స్ బొంబాయి . ప్లాండర్ (న్యూ టైప్). బొంబాయి . ప్లాండర్స్ వెబాస్ . పాపూన్, బొంబాయి . పాపూన్ (న్యూ యాసిటేట్) బొంబాయి . సూపర్ కాలన్ సూరత్ . మఖతాలాల్ పాప్లిన్ వస్త్రాలు

ఖనిజవేదిసహాయంతో దొంగ బంగారం పటివేత

ఉత్తర బొంబాయిలో రు 10 లక్షలుచేసే సువర్ణసామాగ్రి అధికారుల వశం

బొంబాయి, మే 22: బంగారపు కడ్డీలు, పాత్రలు, నగలు-మొత్తం రు. 10లక్షల విలువగల సరుకుమ కస్టమ్సు అధికారులు నేడు ఉత్తర బొంబాయిలో ఒక ఇంటిపై దాడిచేసి వశపరచుకున్నారు.

ఆ యింటిలో ఈ బంగారం పడుకగిది నేల అడుగున దాచబడివుంది. "ఖనిశోధ"ని ఉపయోగించి అధికారులు

యు. పి. అపజయాలపై త్వరలోనే విచారణ

అధిష్ఠానవర్గం నిర్ణయం: ఇతరరాష్ట్రాల ఫలితాలపట్ల సంతృప్తి

న్యూఢిల్లీ, మే 22: ఉత్తర ప్రదేశ్ ఉపఎన్నికలలో రెండు ప్రధానమైన పార్లమెంటరీ నియోజకవర్గాలలో తన పార్టీ అభ్యర్థులు ఎందుకు ఓడిపోయింది తేల్చడానికిగాను కాంగ్రెస్ అధిష్ఠానవర్గం త్వరలోనే విచారణ జరిపించగలదని తెలియవస్తున్నది

ఈ నియోజకవర్గాలలో ఎన్నికల పరిశీలకులుగా పోయిన అధిష్ఠాన వర్గం ప్రతినిధులు నివేదికలు ఇంకా అందలేదు. వాటికోసం తాము ఎదురు చూస్తున్నామని ఏ. ఐ. సి. సి. ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

వారి నివేదికలు అనియోజక వర్గాలలో పనిచేసిన కాంగ్రెస్ కార్యకర్తల నివేదికలు అందితేనే గాని, ఈ వ్యవహారంలో అఖిలభారత కాంగ్రెస్ సంఘం ఒక అభిప్రాయానికి రాలేదనుగూడా ఈ ప్రతినిధి అన్నారు.

ఒక్క యు. పి. లో మినహా, తక్కిన రాష్ట్రాలలో, అనగా పశ్చిమ బెంగాల్, కేరళ, ఆంధ్రప్రదేశ్ మొదలైన చోట్ల కాంగ్రెస్ సాధించిన విజయాలు బ్రహ్మాండంగా వున్నాయని, ఇతఃపూర్వం ప్రతిపక్షాల చేతులలో వున్న అనేక స్థానాలను ఈ రాష్ట్రాలలో కాంగ్రెస్ తనవశం చేసుకోగల్గిందని, ఇది సంతృప్తిని కల్గిస్తున్నదని గూడా ఏ. ఐ. సి. సి. ప్రతినిధి చెప్పారు.

కృపలానీ ఆరోపణలు: జిల్లా మేజస్ట్రేటు ఖండన

అమ్రోహా ఎన్నికల సందర్భంలో ఏవో అవకతవకలు జరిగాయని, మంత్రులు ఆ నియోజకవర్గంలో తిరగడంవల్ల జిల్లా అధికారులు స్తంభించిపోయినారని ఆంటూ లక్నోలో ఆచార్య కృపలానీ చేసిన ఆరోపణలను మొరాదాబాద్ జిల్లా మేజస్ట్రేటు శ్రీ ఎస్. పి. ఎస్. జనేజా నేడు ఖండించారు. "ఈ నియోజకవర్గంలో ఎన్నికలు జరిగేముందు మంత్రులు వ్యక్తిగతమైన హోదాలలో వచ్చారు. కొన్ని సందర్భాలలో జిల్లా అధికారులకు వారు సమన్వయాన్ని గూడా వర్తమానం అందలేదు. అందువల్ల మంత్రుల లాకవల్ల జిల్లా అధికారులు స్తంభించిపోయినారన్న ఆరోపణ అర్థంలేనిది. ఎన్నికల సందర్భంలో శాంతి భద్రతలను అధికారులు కాపాడలేక పోయినారన్న ఆరోపణకూడా ఇటువంటిదే. నేను, పోలీసు సూపరింటెండెంట్ స్వయంగా ఈ వ్యవహారాన్ని చూస్తూ, ఎక్కడ అరాచక లక్షణాలు కన్పించినా అణిచివేస్తూ వచ్చాము." అని ఆయన అన్నారు.

మసానీకి ఆచార్య కృపలానీ మద్దతు

రాజకోటలో ఎన్నికల ప్రచారానికి సన్నాహం

అహ్మదాబాద్, మే 22: అమ్రోహాలో కాంగ్రెస్‌పై విజయాన్ని సాధించిన ఆచార్య కృపలానీ ఇప్పుడు రాజకోట నియోజక వర్గంలో స్వతంత్రపార్టీకి ప్రచారంచేసి పెట్టడానికిగాను బయలుదేరారు. ఆయన రాజకోటకు పోతూ నేటి రాత్రి అహ్మదాబాద్‌లో దిగారు.

రాజకోట పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర పార్టీ కార్యదర్శి శ్రీమసానీ పోటీ చేస్తున్నారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ జెఠాలాల్ జోషి.

ఒక్క కమ్యూనిస్టులను తప్ప కాంగ్రెస్‌కు ఎదురుగా నిలబడిన అన్నిపక్షాలను, వ్యక్తులను తాను బలపరుస్తానని, అమ్రోహాలో తన విజయం నిజంగా "ఒక అద్భుతం" అని ఆచార్య కృపలానీ నేడు ఇచ్చట పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

బషీర్ బాబా పర్యటన కార్యక్రమం

బెంగుళూరు, మే 23: సాయి బాబా భక్తుల్లో గేసరులలో ఒకరైన బషీర్‌బాబా పరంగల్లులో కార్యక్రమం ముగించుకొని మే 24 వ తేదీన బెంగుళూరు వస్తున్నారు. ఇక్కడ ఆ ఒక్కరోజు వుండి కోయంబత్తూర్ వెడతారు. కోయంబత్తూర్‌లో మే 25, 26 తేదీలలో జరిగే అఖిలభారత సాయిభక్తుల సమ మహాసభలో పాల్గొంటారు. కేంద్రమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ శుద్ధానంద భారతి స్వామి కేశవయ్యజీవంటి ప్రముఖులుకూడా సభలో పాల్గొంటారు.

పర్వియన్ మహాకవుల ప్రబోధాలు

డా॥ రాధాకృష్ణన్ వివరణ

టెహరాన్, మే 20 రాష్ట్రపతి డా॥ ఎస్, రాధాకృష్ణన్ ఇస్ ఫహాన్, షిరాజ్ నగరాలను తిరిగి, నేటి మధ్యాహ్నం ఇక్కడకు తిరిగి వచ్చారు.

షిరాజ్ ను పవిత్రకవులైన సాదీ, హఫీజ్ ల దివ్య స్మృతితో పునీతమైన నగరం. ఇరాన్‌లో కెల్లా రమణీయమైన ప్రదేశం. రాష్ట్రపతి నేటి ఉదయం ఇస్ ఫహాన్‌నుంచి విమానంలో బయలుదేరి అక్కడకు వెళ్లారు. షిరాజ్ గవర్నర్ జనరల్ ఆయనకు స్వాగతం చెప్పారు.

స్వాగత సత్కారాల అనంతరం డా. రాధాకృష్ణన్ పదుగంటలపాటు అక్కడ చూడతగ్గ వింతలు, విశేషాలు చూచారు.

ఆ మీదట అక్కడకు 35 మైళ్ళ దూరంలోఉన్న పెర్సి పోలిస్‌కు వెళ్లారు. 2500 ఏళ్ళకు పూర్వం పర్షియాను పరిపాలించిన అకీమీనియన్ చక్రవర్తులకు అది రాజధాని. ఎండ మండిపోతున్నా లెక్కచేయక డా. రాధాకృష్ణన్ ఆ నగర శిథిలాలను తిలకించి వచ్చారు.

షిరాజ్ నగరంలో కొత్తగా నెలకొల్పబడిన పహ్లవీ విశ్వవిద్యాలయంలో డా॥ రాధాకృష్ణన్ పర్యటించారు. విశ్వవిద్యాలయం డైరెక్టరు ఆయనకు స్వాగతం చెప్పారు

విద్యార్థుల హర్షధ్వానాలమధ్య డా. రాధాకృష్ణన్ తమ ఉపన్యాసం కొనసాగిస్తూ, మహాకవులు హఫీజ్, సాదీ ప్రపంచానికి అచిన సందేశాన్ని వివరించారు." భగవంతుడు ఎక్కడో ఆకాశంలో కాక మన అంతరాత్మలోనే ఉన్నాడని ఆ మహనీయులు ఉద్బోధించారు" అని ఆయన తెల్పారు.

భారత జాతీయపతాకంలో కనిపించే అశోక చక్రం కాలచక్రానికి చిహ్నమని రాష్ట్రపతి చెప్పారు. ఆ పతాకంలోని తెలుపు అనంతకాలాన్ని, ఆకుపచ్చ మానవుని ప్రగతిని, ఎరుపు కమతిక్షణను, భాధను సూచిస్తున్నాయని తెల్పుతూ, మీ మహాకవులు ప్రబోధంకూడా ఇదేనని వివరించారు,

లండన్‌లో భారత విదేశాంగశాఖ కార్యదర్శి

లండన్, మే 21: భారత విదేశాంగ వ్యవహారాల కార్యదర్శి, శ్రీ ఎం. జె. దేశాయ్ అమెరికానుండి భారతానికు తిరిగి వెళ్తూ నేడు లండన్ చేరుకున్నారు. వారు బ్రిటిష్ కామన్వెల్తు వ్యవహారాల మంత్రి, శ్రీ డంకన్ శాండీస్‌ను కలుసుకుంటారని భారత దౌత్య వర్గ ప్రతినిధి ఒకరు వెల్లడించారు.

శ్రీ దేశాయ్ శ్రీ టి. టి. కృష్ణమాచారి నెంట అమెరికా వెళ్ళారు.

శ్రీ దేశాయ్ గురువారంనాడు ఇచటినుండి జెనీవాకు ప్రయాణ మవుతారని వెల్లడించారు.

లండన్‌లో వారు బ్రిటిష్ కామన్వెల్తు సంబంధాల కార్యాలయాధికారులను కూడా కలుసుకుంటారు.

తప్పు చిరునామాలవల్ల జరుగుతున్న జాప్యం

హైదరాబాదు, మే 22: ప్రజలుచేసే అనేకలోపాలవల్ల ఉత్తరాలు, మనియార్డర్లు, బంగీలను చిరునామాదారునికి చేరవేయటంలో తపాలా అధికారులు ఎదుర్కొనవలసి వస్తున్న చిక్కులను హైదరాబాద్ డివిజను సీనియర్ తపాలా సూపరింటెండెంటు, శ్రీ కె. శివకామయ్య, జనరల్‌పోస్టాఫీసు పోస్టుమాస్టర్, శ్రీ కె. ఎస్. శర్మ నేడు పత్రికాప్రతినిధులకు వెల్లడించారు.

జనరల్‌పోస్టాఫీసుకు రోజూ 40,000 పైచిలుకు ఉత్తరాలు, సుమారు 600 మనియార్డర్లు అదేసంఖ్యలో బంగీలువస్తాయని వారు తెల్పారు. చిరునామాలను తప్పుగా వ్రాసినందున సుమారు 10,000 ఉత్తరాలను చేరవేయటంలో ఆలస్యమవుతుందని వారు తెల్పారు. చిరునామాదారులున్న ప్రాంతం నెంబర్లను, ఆ ప్రాంతాలను కనుక్కోవటం నితపాలా అధికారులు ఎంతోకాలాన్ని వృధాచేయవలసివస్తున్నది. తపాలా కార్యాలయానికి అనవసరప్రశ్నను తప్పించటానికి, ఉత్తరాలు తొందరగా చేరటానికి కనీసం చిరునామాదారు ఏ ప్రాంతంలో ఉన్నదీ స్పష్టంగా పేర్కొనాలని వారు కోరారు.

మే 1వ తేదీనుండి హైదరాబాద్ డివిజనుకు తంతి, తపాలా సలహా సంఘాన్ని నియమించినట్టు వారు తెల్పారు. ఇందులో శాసనసభ్యులు జిల్లా పరిషత్ అధ్యక్షులు, పౌరసంఘాల అధ్యక్షులు, వాణిజ్య, వ్యాపారప్రతినిధులు, ప్రముఖపౌరులు ఉన్నారు. వారు తంతి తపాలా అధికారులకు తగుసలహాలు నివ్వవలసి యున్నది. సంఘంతొలి సమావేశం ఈనెల ఆఖరువారంలో జరుగుతుంది. ఈ సంఘం ఆలేసినెలల కొకసారి సమావేశమవుతుంది.

పత్రికా ప్రతినిధులకు జి. పి. ఓ. కార్యాలయాలను, వాటి నిర్వహణను చూపించారు.

మంచి నాణ్యమైన ఫర్నిచరుకు

CROMELITE MANUFACTURING

ట్యూబులర్ ఫోల్డింగ్ ఫర్నిచరును కొనండి

శావలెను

శాల్వాలకు, చీరలకు, పార్టీ డ్రెస్ ఏజెంట్లు కావలెను. వివరములు, ఉచిత నమూనాలకు హిందీ, లేక ఇంగ్లీషులో వ్రాయండి. Gaudsun Mills, 367, Industrial Area A, Ludhiana-3.

ఋణము పొందండి

రు. 250నుండి10000 వరకు పెండ్లి,వ్యాపారం, ఇల్లు, కారు,స్కూటర్ వగైరాలుపొందుటకు స్వంతపూచీపై సులభ నెలవాయిదాల్లో తేలికగా చెల్లించువరకు పొందండి. ప్రాపర్టీ ఎక్స్టెన్ ఉచితము. నేడే ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి. Kuber Finance (P) Ltd., (K-44) AMRITSAR-5.



Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad. Phone: Madras 22244 & 21747 Hyderabad: 42703.